Reg No. M. 3152.

జమీన్ రైతు

నెల్లూరు నుండి ప్రతి శుక్రవారము వెలువడును

సంపుటం 4
సంచిక 7.

2-11-1934—శుక్రవారము.

సం॥చందా రు 4-0-0.
విడిపత్రిక 0-0-6.

కొఱడా దెబ్బలు

(విమర్శ రాయడు).

భావయ్య చౌదరిగారికి గుంటూరు సభలో యథోచిత సంభావన ముట్టిందటగా! రేపు చీల్చే బోర్డుల్లో అధ్యక్షుడు కాబోయ్యే రామయ్య చౌదరిగారికి భావయ్యగారు ఛీఫ్ సెక్రేటరిగా ఉండేట్టుగూడ తీర్మానమయిందట.

* * *

"ఫెంటర్సు ఆఫ్ కామర్సు" బ్యాలెట్ కవర్లు ఓటర్లకు పంపడంలో చాలా అజాగ్రత్త జరిగింది. రిజిష్టరు చేయకుండా సాధారణ పోస్టులో పంపడం మూలాన చాలాచోట్ల కుంభకోణం జరిగిందట. కాను జరక్కుండా ఎట్లుంటుంది? టీచర్లే విలేజి పోస్టుమాష్టర్లుగా ఉన్న చోట్ల మూలాన తమ పైఅధికార్లు కాదు అనధికార్లు వచ్చి అడిగితే కవర్లు యిస్తారా, ఇవ్వకుండా ఉంటారా!

* * *

హిందూదేశంలో ఒకచోట ఈలాజరిగిందట, టీచరే విలేజి పోస్టుమాస్టరుగా ఉండగా జిల్లా బోర్డు ఉపాధ్యాయుడు పోయి ఫలానివారి కవరు తెమ్మని అడిగి తీసుకెళ్లాడట. తర్వాత అడ్రెసుదారువచ్చి అడగ్గా మీకవరమాత్రం యింకా రాలేదని బొంకివాడట. అడ్రెసుదారు పోస్టల్ సూపరింటెండెంటుకు, రిటర్నింగు ఆఫీసరుకు టెలిగ్రాం యిస్తామని బెదిరించగా, పోస్టుమాస్టరు వాల్లుమూలలా మనుష్యుల తరిమి ఉపాధ్యాయుని కాళ్లమీదపడి కాబోలు కవరు తెచ్చి అడ్రెసుదారుకిచ్చాడట.

* * *

మరికొన్ని చోట్లల్లో అడ్రసుదారు యిలాకావారువచ్చి అడిగితే కవరు యివ్వకో ప్రతిపక్షులకు యివ్వగా వారు తీసుకపోయి ఓటరు యింగ్లీషు రాని వారవటం మూలాన, మీరు కోరినవారిపేరు ఇదియని వరొకపేరు దగ్గర మార్కు పెట్టించి పంపారట. ఆతర్వాత కనుక్కొని చింతించాడట పాపం! ఏమిటండీ విద్యార్థులు, జిల్లాకే గాక, హిందూదేశాని కంతటికి ప్రాతినిధ్యం వహించాలిసిన వారు ఈలా చెయ్యడం ఏం మర్యాద?

"జస్టీసు అంటే అన్యాయం" అని ఇంగ్లీషర్థం కాబోలు!

* * *

సైకారటాలుబట్టి బ్యాలెట్ కవర్లు రిజిస్టరు పోస్టుద్వారా పంపడం, బ్యాలెట్ పేపర్లు ఓటర్ల భాషలో వ్రాయడం, ఈరెండు విషయాల్లో వచ్చే ఎలెక్షన్లలోనైనా ప్రభుత్వంవారు పొరపాటు పడకుండా ఉంటారని అనుకుంటాము.

మంచి ధావు

అగ్ని హోత్రుడు.)

వెంకన్న:— సుబ్బారావు. రెండుసంవత్సరాలుగా వ్యాపారాల్లో నష్టమొస్తున్నదోయి! సంపాయిచ్యానికి ఏమి సరైనదారి కనబడడం లేదు.

సుబ్బా:— అయితే ఒకరహస్యం చెప్పుతావిను మొన్న ప్రభగిరిపట్నం వీర్రాజు జిల్లాబోర్డు మెంబరు దేముడి ధర్మాన డింక కొట్టేడు. ఆనీటురు కోటేశ్వరుడు కుబేర్రావు తమ్ముడు పాటీ చెయ్యాలని ఉన్నాడు. అవిర్ధాకు నీవు రు 100/- లు డిపాజిటు కట్టి కాకితం వెయి. ఆనకే చూస్తువు తడాకా, కార్లంతా నీయింటిచుట్టేగా! కాని నీవుమాత్రం మెత్తబ

"నుదుటన్ వ్రాసిన వ్రాత తీర్పగలమా నూరేండ్లు చింతించినన్"



ఎవరెంత మెత్తపెట్టినా నేను పడిపోతున్నానురా బాబో!

కాంగ్రెసు నాపొట్టమీదెక్కి తొక్కుతున్నదిరో నాయనో!

ఓ బొబ్బిలిదొరా! నావల్లకాదయ్యా! ఏ బోర్డు లేకుంటే పోద్యా! గాని "ఊపిరుంటే ఉప్పమ్ముకోని తాగుతాను.

సుబ్బా:— వెంకన్నా చేవొకవుపాయము చెప్తాగాని చేస్తా అభిజాత్యత మరోకుండా.

వెంక:— అభిజాత్యం, గిభిజాత్యం, జాస్తాహినైనా వచ్చేట్టుంటే ఏమిచేయమన్నా చేస్తా! మహా మహా రాజాలు చేస్తున్నారోయి నాకేంది?

దక, కథంతా నేనడుపుతా. యెట్లాబోయినా వెయ్యి రూపాయలుతప్పవు. నీవుమాత్రం తిరిపెత్రకాయ సంపాయించుకోవి 3 పెట్రోలుటిన్నులు ఖర్చుపెట్టు తర్వాత నీకే తెలుస్తది.

వెంక:— ఇంతమాత్రమేగా! అయితే చూసుకొన్నా చూస్కో.

వింతలా! విశేషాలా!

(సు. శీ. ల.)

రావుబహద్దూరు రామయ్య చౌదరిగార్లవంటి వారు జాతీయవాదులవునీ, వీరి [illegible] భావయ్యగార్ల వంటివారు కాంగ్రెసువాదులనీ, పురపాలక సంఘాధ్యక్షత పదవికోసం కాంగ్రెసువారిపై తిరగబడి రాష్ట్రీ ప్రభుత్వానికి మంత్రైన బొబ్బిలి అండచేరి సేనింకా అఖిల భారత కాంగ్రెసు కమిటీ మెంబర్లుంటూ కాంగ్రెసు గొడుగులో చేరుతారంటే! గాంధిగారు కాంగ్రెసులోంచి నిష్క్రమిస్తారంటే వింతా! పటేలుగారు తాళింపేకారంటే విశేషమా!

* * *

"బాబోయి! ఈప్రశ్నలకి నేను సమాధానం చెప్పలేను. ఈ బహిరంగ లేఖలకి జవాబులు వ్రాయలేను. ఈ వివిధమైన తాకిళ్లకి [illegible] మటుమాయ మర్చెట్టి చదువు చెప్పించుకోలేను. ప్రాణం పోతే ఈలాంటి యమలోకబాధ అనుభవించవొచ్చుగాని బతికుండంగా ఏలా. పారిపోటన్న చెప్పుడుమాటలకు లొంగి నిలబడ్డాను. నా అధ్యక్షత్వాన్ని ఉపసంహరించుకుంటాను. డిపాజిట్టు పోతే పోనీండి. వాదేంపోయింది. కాంగ్రెసుకుక్షై" అంటే ఆశ్చర్యం ఏమున్నావుందా!

* * *

మేకా కోటిరెడ్డిగారి ఉపవాసం దగ్గర్నుంచి శాస్త్రీగారి దంపుడు బియ్యం, రావుగారి వెన్నకరగపెట్టిన నెయ్యి, గుంటూరువారి చీటికలు, కృష్ణావారి పొగాలమీద 7,8 కాలాలికి తక్కువలేకుండా సంపాదకీయాలు వ్రాస్తే ఎవ్వరు చదవటం లేదంటేగానీ, దండగవ్రాతలక్లే ఉన్నయ్యంటేగానీ, విశేషంగా ఉంటుందంటారా!

* * *

సత్యమూర్తిగార్ని చూచి సహించలేక, రామస్వామి మొదలియారుగార్ని చూచి రొమ్ములు బాదుకుంటూ, చెట్టిగార్ని చూడలేక, మణ్యకంగార్ని మెథావి అనే జస్టిసు పత్రికవి, దేశక్షేమం కోరేవారు కాని, ఏ కాంగ్రెసు వాదికాని, ముట్టుకుంటే ఎవరికన్నా ఆశ్చర్యం కలుగుతుందా! బొబ్బిలి రాజాగారి అంటురోమన్ని మావేందుకు ఏమైనా కీర్తులు చేస్తారా?

* * *

కారాగృహంలో సైతం భీమాపన్ను చేసి ఆయ వేలదాకా సంపాదించిన పట్టాభిగారు, రాబోయ్యే విలేజి ఇండస్ట్రీసు అసోసియేషన్నీ కూడా, అః క్రింటుమన్న ఏ. ఐ. యస్. ఏ. లో చేర్చి లాభకరంగా వుంచింటే ఆశ్చర్యం ఉందా. గుంటూర్నుంచి అసెంబ్లికి [illegible] ఇవ్వాల్లినుంచి అనుభవిస్తున్నాను [illegible] అన్ని సుఖాలు వారికే తెలియాలి.

[illegible]ల మెంటు

ఎస్టేటువారు సెటిల్ మెంటువారికి పెట్టిన అర్జీ

మామూళ్లు శిస్తును హెచ్చింపకోరుట

పర్లాకిమిడి అక్టోబరు 18:—

(స్వ. విలేఖరి.)

(గంజాం విశాఖపట్నం జిల్లాల స్పెషల్ రెవెన్యూ ఆఫీసరువారి యెదుట 10-10-1933 తేది గల నోటీసును అనుసరించి శ్రీ శ్రీ పర్లాకిమిడి రాజావారు దాఖలు చేసిన విజ్ఞాపన.)

1908 సంవత్సరపు మద్రాసు యెస్టేట్సు లాండు ఆక్టు యొక్క 11-వ అధ్యాయం ప్రకారం తరములు నిర్ణయించేటప్పుడు తరముల నిర్ణయాధికారి గారు తప్పక ప్రస్తుతం అమలులోవున్న తరముల తోనే ప్రారంభిస్తారు కాని తనకు న్యాయమైనట్టిది యుక్తమైనట్టిది అని తోచే తరము నిర్ణయించేముందు వారు సదరు ఆక్టుయొక్క కొన్ని నిబంధనలకు లోబడే కొన్ని వాంశములను ఆధారం చేసుకోవలసి యుంటుంది.

ఆఫీసరు ప్రస్తుతం వున్నతరములే ఆధారము చేసుకొంటారు గనుక సదరు తరముల ఏ సందర్భములలో నిర్ణయింపబడ్డవో, ఏలాగున భాయపరచబడ్డవో, ఏలాగున లెక్కించబడ్డవో విచారణ చేయుట చాలా అవసరం. కనుక ఇంతో అంతో తరముల నిర్ణయమునకు సంబంధించే పరిస్థితులలో అప్పటికి వుండే వ్యత్యాసములు పరిశీలించడం అవసరం అయివుంది. కొన్ని వాంశములు యీ క్రింద వ్రాసిన తరగతులలోకి వస్తాయి.

(ఎ) స్థానికంగావుండే ఆహార దినుసుల ధరలు అప్పుడు యిప్పుడు.

(బి) నీటిపారుదల వసతుల స్థితిగతులు.

(సి) అప్పుడు యిప్పుడు వుండే భూమిసారం.

(డి) రాకపోకలకు ఎగుమతి దిగుమతులకు గల సౌకర్యాలు.

కొన్ని వాంశాలు అప్పటికి యిప్పటికి కూడా ఒక్కలాగే వుంటాయి అందులో ముఖ్యమైనది ఆదని తరములు నిర్ణయం చేసినప్పుడు ఆధారమై వుండదగిన పంటలోని జమీందారుకు రైతుకుగల భాగములు.

ఇవన్ని ఆలోచించి ఒక అంకె నిర్ణయించేటప్పుడు దరిమన్న ఎస్టేటులలోని అమలులోనున్న తరముల విచారణ చాలా సహాయకారిగా వుంటుంది. అందులోను ముఖ్యంగా నిర్ణయింపదగిన ఒకతరము తక్కువగా వుంటుందా లేక బాధకరంగా వుంటుదా అనే విషయం నిర్ణయించవలసి వచ్చినప్పుడు.

యీ సందర్భంలో మద్రాసు హైకోర్టువారు (1926) ఎచ్. డబ్ల్యు. యన్. 131 మొ 134 చేసిన మాటలను విచారించడం చాలా లాభకారిగా వుంటుంది. "రికార్డు ఆఫ్ రైట్సు తయారు చేయడంలో రెవెన్యూ ఆఫీసరువారు ఆలోచించవలసిన విషయంలో 30 వ సెక్షను క్రింద ఉదహరించబడిన విషయాలే ఆలోచించవలసిన బాధ్యత లేదు.

ఒక రెవెన్యూ ఆఫీసరు 11 వ అధ్యాయంక్రింద పనిచేయు చున్నప్పుడు ప్రస్తుతంవున్న తరం ధరల హెచ్చు, లోగడ తరము నిర్ణయించి నప్పటి కాలము నీటిపారుదల వసతులు మొదలైన న్యాయమైనట్టిన్ని, యుక్తమైనట్టిన్ని తరము నిర్ణయించడానికి తనకు పనికివచ్చే యితర పరిస్థితుల విషయంలో యిప్పుడుండే స్థితులు ఆలోచించవలసి వుంటుంది. తర మేదయినా అది న్యాయమైనది యుక్తమైనది కాదని తనకు తోచినప్పుడు దానిని మార్చడానికి అతనికి అధికారంవున్నది. ఆలా చేయడంలో అతను 30 వ సెక్షనులో చెప్పు రు 1-కి 2౦డణాల కంటే ఎక్కువ కాగా మారడనే రూలును అనుసరించ వలసిన బాధ్యత లేదు.

పై చెప్పిన వాంశములు పర్లాకిమిడి ఎస్టేటుకు సంబంధించి వంతవరకు క్లుప్తముగ విమర్శించుట యుక్తము.

పర్లాకిమిడి జమీందారీలోని తరముల చరిత్ర.

మొదట అన్నిపంటలలోను కొన్ని రేట్లప్రకారం జమీందారువారు భాగము వసూలు చేస్తూ వుండేవారు. ఆరేట్లు రానురాను జలాధారములు కల పల్లానికి 18 పుట్లు (వరిపంటకు) మామూలు పల్లానికి 15 పుట్లు 1 వరిపంటకు చోడి, మినుములు, నువ్వులు, మొదలయిన వాటికి 15 పుట్లు ఉలవలు, అనుములకు 2/5 వంతు రాజుభాగం చెఱుకుకు 1/4యీ భాగములు వసూలుచేయుటకు ఇజారాదార్లను నియమించేవారు. వీరు రాజుగారికి మొత్తముగా కొంత చెల్లించి వారి యిష్టమువచ్చినంత రైతులవల్ల వసూలు పరచుకొనేవారు.

ఇజారా పద్ధతివల్ల రయుతు నష్టము బాధకలుగుచున్నాయని తెలిసినకోట గ్రామస్థులే తమ సంయుక్త బాధ్యతమీద ఆ ఇజారాను పొందేవారు ఈపద్ధతిక్రింద గ్రామ మొత్తము మీద విధించిన శిస్తు మొత్తమునకు గ్రామస్థులందరు మొత్తముగాను, ప్రత్యేకముగ్గాను బాధ్యులైవారు. తమలోతాము చెల్లించవలసిన మొత్తమును దామాషాగా పంచుకునేవారు. 1830 లో ఎస్టేటు, కోర్టు ఆఫ్ వార్డ్సు వారి యాజమాన్యములోనికి పోయెను. వారు ఈపద్ధతినే అనుసరించి శిస్తులు వసూలుచేసేవారు. ఈపద్ధతి రైతులకు రాజుకుకూడా నష్టముగ్గావున్నట్లు స్పష్టమయినది. అందుచేత ప్లానుసర్వేఅని సర్వే 1861 లో ప్రారంభించి 1867 లో పూర్తిచేయబడినది.

ప్లానుసర్వే పూర్తిఅయిన తర్వాత అప్పటికి వున్న వాలు ననుసరించి లెక్కవేసి మరు శిస్తుల నిర్ణయించారు. పల్లం భూములలో ప్రతి యకరాలోను పండే ధాన్యాన్ని అనుసరించి ఎ 1-కి రు 20 ల చొ॥ ధరకట్టి పల్లం రేట్లున్ను, అప్పటికి ప్రధానంగా పండించే రెండోపంట ఐయిన చోళ్లు గ 1-కి రు 30 ల ధర కట్టి మెట్టరేట్లున్ను నిర్ణయించి, యి॥ 1-కి రు 2 మొ 7 రు వరకు పల్ల భూములకు, రు 0-8-0 మొ॥ రు 1[illegible] వరకు మెట్టభూములకు శిస్తులు విభజ పరచబడ్డవి దక్షిణాన వర్షాధారపు పల్లంభూములు యి॥ 1-కి రు 1 మొదలు రు 4 ల వరకు నిర్ణయింపబడ్డాయి.

యిందు మాజరుపరిచిన (యస్టిమేట్ కి) తరములు భూములకు ఏ ఏ విధముగా జమీందారు యొక్క, రైతుయొక్క భాగములు వరుసు శిస్తులో నిర్ణయింప బడింతో చూపబడింది.

తరువాత ఎస్టేటు ఆపామీవారి సర్వే 1880 లో ప్రారంభింపబడి 1884 పూర్తి చేయబడ్డది. కాని అది అమలులోకి తీసికొని రాబడలేదు. తిరిగి మెడ్రాసు ఎస్టేటులాండు ఆక్టు ననుసరించి 1910 లో ప్రారంభించి 1912 సర్వే పూర్తి చేయబడ్డది. కాని 1867 ప్లానుసర్వే అయినప్పుడు నిర్ణయించిన తరములే అమలులో వుంచేరు.

1867 లో నిర్ణయించిన తరములు, భూముల యొక్క సారమును బట్టి ఆలోచిస్తే చాలా తక్కువ. అంతేకాక ఆ నిర్ణయమప్పుడు సెటిల్ మెంటువారు వాంశాలన్ని ఆలోచించలేదు. బోర్డువారైతేనేమి, కోర్టుఆఫ్ వార్డ్సు వారైతేనేమి ఒక్కటే ఆతృతలో ఉండేవారు. ఏవిధంగానైనా రైతులు తమ ఆధీనంలో వుండే భూములకు చెల్లవలసిన శిస్తులకు వారు అభ్యంతరం పెట్టకుండా ప్రత్యేక బాధ్యత వహించాలని. ఈ విషయం బోర్డువారు వ్రాసిన యీక్రింది వ్రాసిను పట్టి స్పష్టం అవుతుంది. "పర్లాకిమిడి వ్యవసాయదారులు యికముందు సమిష్టి బాధ్యత విడిచిపెట్టి భాయమైన ప్రత్యేక బాధ్యత వహించి భూములు సాగుచేయవలసి వుంటుందిగనుక రయితులు అట్టి బాధ్యత వహించడానికి జడిసి పోకుండా వుండేటట్లు తరములు కొంచెము సులభముగా [illegible] [illegible] చాలా అవసరము." ఒకిక లెక్టరు గారు చెప్పినట్టు ("పర్లాకిమిడి జమీందారీలోని) తరములు, గంజాం జిల్లాలలోని ఇతర జమీందారీల తరములను పట్టిమాస్తే, అతి తక్కువ.

తరములు నిర్ణయించడానికి యెన్నడు ప్రయత్నం జరుగలేదు. 1867 లో నిర్ణయమైన ఆతరములే ఆలాగున నిలచివున్నవి. ఇందుకు ముఖ్యమయినకారణం ఇంతకాలమువరకు ఏస్టేటు, కోర్టు ఆఫ్ వార్డ్సువారిస్వాధీనంలో వుండడమే 1912 లో కొత్త సర్వేకాలమందు, ఎస్టేటులాండు ఆక్టు ప్రకారం తరములు నిర్ణయించడానికి ఉద్దేశింపబడినది. గాని, రాజావానికి తరముల పునర్నిర్ణయముయొక్క అన్ని అంశములయందు తగినంత అనుభవము కలిగిన పైని యీపనిని జరిగించమని బోర్డువారు సలహా యిచ్చిరి(1-11-1912 వ తేదిగల వుత్తరమును చూడుడు). 1925లో రాజావారు శిస్తుల పునర్నిర్ణయముయొక్క ఆవశ్యకతను గ్రహించి అనుజ్ఞయిమ్మని బోర్డువారికి దరఖాస్తుచేసిరి.

జి. టి. నెం. మిసలేని యస్ 3653 లా (జనరల్) డేటెడ్ 18-11-1927 లో అనుజ్ఞఇవ్వబడెను-రయితులు ఇందుకు అభ్యంతరము చెప్పిరి. గాని బోర్డువారు జి. ఓ. నెం. 3869 మిసలేని యస్ డేటెడ్ 15-11-1928 లో వారి అభ్యంతరమును తోసి వేసిరి.

ప్రస్తుత పరిస్థితులలో ల మార్పులు క్రమ ప్రకారం ఆలోచించగా ఎ. ధరలు 1867లో తరముల నిర్ణయమైనప్పటినుంచి పల్లంలో గాని, మెట్టలోగాని పండే పంటల ధరలు చాలా హెచ్చినవి. అప్పుడు గరిసెకు ధాన్యం ఖరీదు రు 20/-వుండేది. ఇప్పుడు 1923 మొ॥ 1932 వరకు అయ్యిన పదిసంవత్సరాల సగటు ఖరీదు షుమారు రు 114/- ఈవిధంగానే 1867లో గరిసెకు చోళ్ల ఖరీదు రు 30 లు 1923 నుండి 1932 వరకు గల పది సంవత్సరాల సగటు ధర గరిసె 1-కి రు 120 (యిందులో జతపరిచిన ధరల జాబితాను చూడుడు) ఎస్టేటువారు మెడ్రాసు ఏస్టేటులాండు ఆక్టు యొక్క 30క్షను ప్రకారం కొన్నిగ్రామముల తాఁ శిస్తులు హెచ్చుచేయుటకు దావాలు తెచ్చినప్పుడు సదరు దావాలు విచారణ చేసి డిక్రీ యిచ్చిన శ్రీకాకుళం డివిజన్ స్పెషల్ డిప్యూటి కలెక్టరుగారు 2-6-1924 న యిచ్చిన జడ్జిమెంటులో యీ అభిప్రాయం తెలియచ్చిరి. "ప్రతివాదులు దినుసుల ధరల హెచ్చువిషయమై అడ్డువాదము ఆక్టు పెట్టలేదు. ఏటూర్య ఎక్జిబిటు ఫ 1301—1310; 1320—1330 ఫసలీలవరకు యీపైసంవత్సరములు సగటు ధరల జాబితా ఆక్టు యొక్క 31 సెక్షనులో సూచించిన ప్రకారం ధరలు పైవరకిస్తే ధరలు నూటికి 108 రు చొప్పున హెచ్చిపోయినవి" యీ అభిప్రాయం జిల్లాకోర్టులోనుగాని, హైకోర్టులోగాని అపీలు చేసినప్పుడు రైతులు ఖండించలేదు.

ఒకటవతరం పల్లంభూములకు యి 1-కి రు 7 మాత్రం బూగామందుకు చెల్లించి రైతు అందుకు అయిదు ఆరు రెట్లు లాభమును పొందుచున్నాడని మీద చెప్పవలసి యున్నది. ఒక ఉదహారణ ఇప్పుడు విచారణలోనున్న గ్రామములలో నొకటి అనగా పలియాపల్లి గ్రామములో యి 2-34 సెంట్లు బూమికి జమీందారు రు 16-6-0 మాత్రం పొందుతున్నాడు పట్టాదారు ఆబూమికే తన రైతువల్ల 38½ పుట్లు ధాన్యం, 15 పోగుల చొప్పు వసూలు చేసుకొనుచున్నాడు. పుట్టి కెంకు రూపాయల చొప్పున లెక్కవేసినా పట్టాదారు ధాన్యమును రు 67-న్ను చొప్పును రు 3 మొత్తం రు 70 పుచ్చుకొనుచున్నాడు. అందుచేత పట్టాదారు రు 53 లాభమును పొందుచున్నాడు ఇంతకన్న ఎక్కువ లాభము పొందుతూవున్న పట్టాదారుల విషయములు ఇంకావున్నవి ఆఫీసరు వారికి తెలియపరచడమగును. ఇట్టి అన్యాయములు సవరించుటకొరకే ప్రస్తుతపు సెటిల్ మెంటు కోరబడియున్నది. ధరల హెచ్చువలన కలిగే లాభమును పట్టాదారులు పొందుతూవున్నప్పటికి జమీందారుకు ఆలాభములో వంతు యివ్వలేదు.

(బి) నీటిపారుదల వసతులు.

యీ ఏస్టేటులో ప్రశస్తమయిన చెరువుల సముదాయం వున్నది. ఇవి, అనేకమైన కొండవాగులు, గడ్డల ఏటిమిట్టలు ఆధారములుగా కలిగి సంవత్సరం పొడుగునా జలసమృద్ధిగా వుంటాయి. ఇవిగాక చిన్నచెరువులు, సాగరములు బన్నెలు మొదలయిన నీటి వసతులున్నాయి. ఇందుతో జతపరచిన స్టేటు మెంటులో ముఖ్యమయిన గడ్డలు చెర్వులు వివరింపబడ్డాయి. మహేంద్ర తనయా నది కడ్డముగా ఆనకట్టకూడా వున్నది. పాతవసతులుబాగు చెయ్యడమే కాకుండా కొత్త వసతులు కూడా నిర్మించబడ్డాయి. వీటిలో చాలా వట్టుకు ఆక్టుయొక్క 30 (11) 16 (1), 32 (1-ఎ) ప్రకారం రిజిస్టరు చేయబడ్డవి. స్పెషల్ రెవెన్యూ ఆఫీసరుగారికి ఎప్పటికప్పుడు వీటి విషయం తెలియపర్చడమైనది. 1905 సంవత్సరమునకు పూర్వమే ఖర్చుపెట్టిన విశేష మొత్తములు గాక, ఆసంవత్సరము లగాయతు యిప్పటివరకు 15 లక్షలకుపైగా యీ నీటివసతుల పాలికెట్టుక్రింద ఖర్చుపెట్టబడ్డది. చాలా డబ్బు ఖర్చుపెడుతూ బూమి సాగుకు నీటిని క్రమముగా ఉంచుచున్నారు విచారణ సమయమందు అవసరమైన వివర్యాలు దాఖలు చేయడమగును. ప్రస్తుతము విరా

రగలోవున్న మూడు గ్రామములయొక్క నీటిపారుదల సదుపాయములు విపులమైన జాబితా యందులో దాఖలు చేయబడినవి.

భూముల ఫలవంతము.

తాలూకాలోని మన్ను చాలామంచిది. చాలా ఫలవంతమైనది అన్ని పాంతములు నిర్వివాదాంశము. విస్తరింప బడిన నీటి పారుదల సదుపాయములవల్లను వర్షమువల్ల తీసికొనిరాబడే తడిసిన ఆకుల ఎరువుల పొలములలో పడుచున్నందు వల్లను, భూములు ఏడాది ఏడాదికి ఎక్కువ ఫలవంతమగుచున్నవి.

మెట్టభూములు విషయంలోముఖ్య పంట అయ్యే రాగి పంటను బట్టి మెండటు తరం నిర్ణయింపారు. ఇప్పుడు చెరుకును, ఆముదములు, ఉలవ, జొన్నలు మొదలయినవి చాలాపంటలు పండిస్తున్నారు.

రాకపోకల సదుపాయాలు.

జిల్లాబోర్డువారు, ఎస్టేటువారు స్వయముగా వేయించిన రోడ్లు తాలూకాలో అల్లుకొనివున్నాయి. వీటిలో చాలావట్టుకు 1867 దరిమిలాను వేయబడ్డవి. పంట దినుసులు అన్నివైపుల పంపించడానికి అవి సదుపాయము కలుగజేస్తున్నవి. పైగా పర్లాకిమిడి స్టేట్ రైల్వేవున్నది. ఇది మంచి ప్రశస్తమైన అమ్మకపు స్థలములకు పోవు దినుసులను ఎక్కువగా తీసుకొనిపోవును 1905 లో యీరైల్వే 24 మైళ్లకు మాత్రం వేసినారు. ఇప్పుడు 1931 లో దీనికి 59 మైళ్లు గుణుపురం వరకు వేసియుండు మందు విశాఖపట్నపు రైల్వేతో కలిపే వుద్దేశములో వేయబడినది. ఇందుతో జరపబడిన ప్లానులో యీరోడ్లు రైలు చూపబడినవి.

దరి ఎస్టేట్లు.

దరినున్న ఎస్టేట్లలో ఇటీవలనే నిర్ణయింపబడిన యీక్రింద చూపబడిన తరములు పరిమాణకు చాలా ఉపకరిస్తవి.

నందిగాం.

నందిగాం ఎస్టేటులో పల్లం రేట్లు రు 10 ల మొదలు రు 16 ల వరకున్ను, మానవారీ పల్లముకు రు 8 ల మొదలు 10 వరకు వున్నవి.

టెక్కలి.

టెక్కలి ఎస్టేటులో పల్లపురేట్లు రు 10 మొదలు రు 16 ల వరకున్ను మానవారి పల్లముకు రు 7-8-0 చొ॥ వున్నది.

మందసా.

పల్లపు రేట్లు సుమారు రు 17-10-0 మొ॥ రు 25-8-0 వరకు వున్నవి. వర్షాధారం రు 7-14-0 మొ॥ రు 10-0-0.

ఈఎస్టేటులో ఇదివరకు ఎన్నడును క్రమమయిన తరముల నిర్ణయము జరిగియుండ లేదు. రి సెటల్‌మెంటుగాని రీజనుగాని అసలే లేదు. యీతరములు నిర్ణయింపబడిన తరువాత జరిగిన యీ 65 సంవత్సరములలోను, దరినున్న గవర్నమెంటు తాలూకాలలో నైతేనేమి, జమీందారీ తాలూకాలలోనైతేనేమి. శిస్తులు హెచ్చింపు జరిగినది. యీ హెచ్చింపువల్ల శిస్తులు చాలా పెరిగినవి. పర్లాకిమిడి ఎస్టేటు అట్టి హెచ్చింపులాభము ఏల పొందకూడదో తెలియదు,

పైన చెప్ప బడినట్టిన్ని, యింకముందు చెప్పబోవునట్టిన్ని కారణములు పాంతములవల్లయీక్రింది విధముగా తరములు మార్చవలసినదని సూచన.

అన్నివిధముల పల్లం భూములను మూడింటలు)యిప్పుడున్న వాటికి మూడేసిరేట్లు).

ఎవరన్నా చెప్పగలరా?

(కాబురావు)

గుంటూరు నెల్లూరు జిల్లాల తరఫున అసెంబ్లీకి జాతీయా భ్యర్థిగంటూ నిలబడ్డ శ్రీ రావు బహద్దూరు కొసరాజు రామయ్యచౌదరిగారు రేపార్టీ యో?

*　*　*

"స్వతంత్ర" పత్రిక వారికి, ఆ అభ్యర్థి పైఎందుకో అంత ప్రేమ అభిమానం?

*　*　*

పత్రికల సంపాదకులకి సంపాదకీయా వ్రాసేవారికి, ఏమన్నా సంబంధం ఉంటుందా? సామాన్యంగా సంపాదకులు సంచారాలు చేస్తుంటారే, వీరు వ్రాసి పంపుతారా? లేక సలహా లిచ్చెళ్లుతారా?

*　*　*

ఒకే కార్యాలయం నుంచి ఒకే సంపాదకత్వం క్రింద వెలువడే, దైనిక వార పత్రికలకుగల భేదం ఏమిటో?

*　*　*

"చిత్రగుప్త" బూతు సంచిక మీద ఆంధ్ర పత్రికవారి దాడిపై, ఆచార్యగారిచ్చిన సమాధానానికి ఊరుకున్నారేమో?

*　*　*

శ్రీ భట్టిప్రోలు సూర్యప్రకాశరావు గారికి రు 500 లు డిపాజిటు కట్టిందెవరో? అభ్యర్థిత్వం నిరాకరింపబడిం తరవాత ఆడబ్బు ఎవరు వితుడ్రా చేశారో? కట్టినవారికి ముట్టిందా?

*　*　*

నడింపల్లివారు కొసరాజువారి తరఫున ప్రచారాని కెళ్లితే, సత్తెనపల్లి తాలూకాలో ఓక్కరన్నా భోజనం పెట్టిన పాపాన పోలేదుట?

*　*　*

రామయ్యగారెన్ని కల్లో గలిస్తే దివాన్ని చేస్తారా? ఓడితే రావు బహద్దూరు పీకేస్తారేమో? రామయ్యగారసత్య ప్రచారాని కేమన్నా లాభంకలిగిందేమో?

*　*　*

ఆవిధముగానే అన్నిరకముల మెట్టభూములకు ప్రస్తుతమున్న రేటుమకు మూడింతలు (యిప్పుడున్న వాటికి మూడేసిరేట్లు)

కనుక రెవెన్యూ రెవెన్యూ ఆఫీసరువారు యీ విజ్ఞాపనలో సూచించిన ప్రకారం తరములు నిర్ణయింపవలెనని పార్థింపబడమైనది.

(సం) యస్. పట్నాయక్ దివాన్ అండ్,
అథరైజుడు ఏజంటు రాజాసాహెబ్
ఆఫ్ పర్లాకిమిడి.

అనుమతిన

(తెలియదు)

సూపరింటెండెంటు.

రామయ్య చౌదరి గారి చదువు.

అబద్ధ ప్రచారము

నాకు ఈక్రింది విధంగా నెల్లూరు నుండి ఉత్తర మొకటొచ్చింది. అదిచదివేవరకు నిర్విణపొయ్యాను. ఉత్తరంలోని విషయాలివి.

నెల్లూరు.
20-10-34

"ఆర్యా!

రామయ్యచౌదరిగారి విద్యా విధానాన్నిగూర్చి నెల్లూరుజిల్లాలో అసత్య ప్రచారం జరుగుచున్నది. మొన్న నెల్లూరు సుందరరామిరెడ్డిగారు కావలి గొల్లుపాటికిపోయి రామయ్య చౌదరిగార్కి ఒట్లుయివ్వమని ప్రచారం చేశాడట, గ్రామస్తులు వారు ఏమి చదువుకొన్నారు అని అడుగగా శ్రీ రెడ్డిగారు పాపం తెలియక బి. యె. ఫెయిల్ అయినాడు అనిచెప్పాడట. అంటె అంతమాత్రమైనా చదవందే అసెంబ్లీ అభ్యర్థిగా వస్తాడాయని రెడ్డిగారి ఊహ

వెంకటగిరి తహసీలుదారు గ్రామాధికార్లకు తాకీదులు వ్రాయడంలో రామయ్య చౌదరి బి. యె. బి. యల్. అని వ్రాశాడట. ఇట్లే అక్కడక్కడా అసత్య ప్రచారాలు జరుగుచున్నవి. కావున మీరు తెనాలి తాలూకావారౌటచే ఇందుల నిజా నిజములు తెలిసియుండునని మీకు వ్రాయుచున్నాను. కాబట్టి తత్క్షణం ఇందుల యథార్థాన్ని గురించి జవాబువ్రాయ కోరుచున్నాను. మీ మిత్రుడు"

అని నామిత్రులొకరు నాకువ్రాసినారు.

నేను తెనాలి తాలూకావాడను. నాకు రామయ్య చౌదరిగారిని బాగా తెలుసును. చౌదరిగారు ఇప్పటికి 45సం॥ క్రిందట కమ్మవారి లెవరు చదువెరుగని దినాల్లో తాను ముందుకొచ్చి తెనాలి మిడిలిస్కూలులో 3 వత్సరంవరకు ఇంగ్లీషున్నూ, చదువను వ్రాయను తెలిసేట్టు తెనుగున్నూ చదివినాడు. ఆ కాలానికి అదియెక్కువ, ఈవల 20 సం॥ లు లోకల్ బోర్డులోఉండి లోకానుభవం చాలాసంపాదించాడు. బి. ఎ. బి. యల్ అన్నది శుద్ధఅబద్ధము. వారిచదువును జూచిగాక వారి జస్టిసుపక్షాన్ని జూచే ఓటులివ్వాలిసిందని నాయభిప్రాయం.

చిత్తగించవలెను.
తెనాలి రైతు.

—:—

భావాలు,
భాషా, గాడు ప్రధానం భక్తే!

(చీతిరాల లేమయ్య, విజయవాడ.)

వసుధ గోగినేని, మంజ్ఞాన్ని చంద్రుండు
భరతమాత ముద్దు, కట్టి యునగ
వెలసినట్టికీర్తి, వినుడు, నత్యవతుండు
రంగనాయకుండు, రాజితుండు.
అలయసెంబ్లియందు, యభ్యర్థిగానిల్చె
మనదు పూర్వపుణ్య, మహిమచేత
యిట్టి తరినియిలేని, కిప్పక అన్యుల
కోటు నివ్వసిగ్గు, చేటుగాదె.
రైతు నాయకుండు, రైతు శెల్లప్పుడు
క్షేమమరయుచుండు, దీమసుండు
సతనివిడచి ఓటు, యన్యుల కొసగిన
ఫలము లేదు పాప, ఫలముగాని.
రంగ రంగయందు, రైతు లెల్లప్పుడు
పొంగి పొరలుచుంద్రు, పూర్ణ ప్రేమ
విడువకుండ "ఓటు" నిచ్చి
భారతమాత
రుణము దీర్చుయదను, సాధించుయ్యా
ఢిల్లిలోన చేరి, పల్లెల కష్టముల్
నిర్భయముగ సభను, నిల్చిచెప్పి
కష్టములను బాపు, కాలంబు
సమకూరె
రైతులార ఓటు, రంగకనుడి.

—

రంగా అరెస్టు అబద్ధము.

ఈమధ్య నెల్లూరు లాకోత్సాకర్త జరిగిన సభలో శ్రీ గోపాలరెడ్డి, రంగా ప్రభృతులు ఉపన్యసించిరి. ఆనాటి రంగాగారి ఉపన్యాసమును బట్టి అరెస్టుచేసి కేసు పెడతారని పల్లెలలో చౌదరిగారి ప్రచారకులు వదంతులు కలిగించినట్లు తెలుస్తున్నది.

ఈవిషయము మేము విచారించినాము ఇట్టి వదంతులకు ఆధారమేమియులేదు. ఈలాంటి వదంతులను ఓటర్లు నమ్మవద్దని ప్రార్థన.

వేమూరు లక్ష్మయ్య,
కార్యదర్శి.

నెల్లూరు జిల్లా కాంగ్రెసు సంఘము,
1—11—34.

బజిరంగబలి జ్యోతిష్యం

శ్రీ వీరాంజనేయస్వామి ఆరాధనం (ప్రశ్న)
(అనేక యోగ్యతాపత్రములు పొందియున్నది.)

తమభవిష్యత్తునుగూర్చినవి ప్రశ్నలవరకు రూ 1—4—0.

ప్రశ్నలనువ్రాసి ఒక కవరులో పంపిన జవాబుతో ప్రశ్న కవరును అట్లనే పంపుదుము.
జాతక చక్రం, లేక ప్రశ్న వ్రాసే కాలము తెలుపవలెను.

"తపాలసెలవు లేదు"

ఇంకా యితర విషయములకు వ్రాసేది.

అ. క. కృష్ణమాచార్యులు,
బజిరంగబలి జ్యోతిష్యం, మున్నూరుపేట్టు
సింహపురం (నెల్లూరు) పోస్ట్ ఆఫీసు జిల్లా.

వీరా అసెంబ్లీ ఓటును

నవంబరు 10 తేదిన

ఈ క్రింది కాంగ్రెసు అభ్యర్థుల కొసగుడు.

గంజాం, విశాఖపట్టణములకు	ఉభయ గోదావరి కృష్ణ జిల్లాలకు	గుంటూరు, నెల్లూరుకు	చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం
కార్మికబంధు	కేసోద్ధారక	అచార్య	బళ్లారి జిల్లాలకు,
వి. వి. గిరిగారికి	కాశీనాధుని నాగేశ్వర రావుగారికి	గోగినేని రంగనాయకులు గారికి	అనంతశయనం అయ్యంగారికి

జాబులు.

అసెంబ్లీ ఎన్నికలు.

రైతు పోదయలారా!

ప్రపంచమునగల జీవరాసులన్నిటికి ఎయ్యది జీవనాధారమో అట్టి జీవనాధారమైన దానిని ఎవరు పండించుచున్నారో వారు రైతులు. రైతు శరీర కష్టముతో చెమటకార్చి పండించిన పంటలే ఆహార పదార్థములు. జీవుని కత్యవసరమైన ఆహారపదార్థములు సృష్టించి ఆధారభూతులైనవారు రైతులు. కావున రైతుకు ప్రతివారు కృతజ్ఞత చూపవలసిన విధ్యుక్తధర్మము గలదు. సర్వవిధముల పాటుబడి జీవులకు అధార భూతుడగుచున్న రైతునకె మిక్కుటమైన యిక్కట్టులు. రైతు కష్టనిష్టూరములను ఆలించి పాలించువారు అత్యవసరులై యున్నారు. ఆంధ్రదేశములో రైతు సోదరుల విషయాలను కనుగొని నివారణచేయ కంకణము కట్టుకొని కృషిచేయుచున్న సర్దారుడెవరు? రైతే రైతుకు తోడ్పడును. ప్రస్తుతము రైతులు ఆర్థిక చిక్కులతో కృషించి పోవుచున్నారని స్వరుగా వారి యవసరములేనుగదా? అర్థిక శాస్త్ర జ్ఞానము సంపాదించి కృషిచేయుచున్న ఆర్థికవేత్త ఎవరు? దేశము కాదు ప్రపంచమే ఆర్థికము ఆర్థికము అని పలవరించి పోవుచున్నది. జీవులా! ఆహారము-ఆహారమని ఆకలిబాధతో విలపించుచున్న కార్మికులెందరో గలరుగదా? 'రైతు-ఆర్థికము' ఈసమస్యలను పరిష్కరించవలయునా అని ప్రపంచము తర్కించుచున్నది. పలువురు పలుసూచన లిచ్చుచున్నారు. ఇట్టి ఘనసూచనలిచ్చువారు ప్రపంచములోను, ప్రతి దేశములోను, రాష్ట్రమునుండియు బయలుదేరి ఒకవోటుడి తర్కించి రైతుయొక్క దరిద్రము బాపుటవసరము. ఆ ఒకవోటు ఢిల్లీ అసెంబ్లీ అసెంబ్లీ. సభ్యత వహించువారుపై

రంగనాయకులుగారి ప్రకటన.

జస్టిసు పతి ప్రచారమునకు సమాధానము.

సాంఘికవాదము ప్రజలకు శుభప్రదమే!

కాంగ్రెసులోని సాంఘికవాదుల కార్యప్రణాళికవలన ప్రజలకు వట్టకష్టాలు కల్గునని జస్టీసు పతిముచారు దుష్ప్రచారము చేస్తున్నారు. కాని వాస్తవముగా చూస్తే, రైతులకు కూలీలకు ప్రజాసామాన్యమునకు అత్యంతముగా లాభకారియని నాబోంట్లు విశ్వసించుచుండుట చేతనే మేమా ప్రణాళికను కాంగ్రెసు వాదులముందు వారి అంగీకారమునకై పెట్టుచున్నాము.

చిక్కులను పరిష్కరించు మహాపురుషులుగా యుండవలయును. ప్రతి రాష్ట్రము నుండి వారు వారు తగిన వేత్తలను పంపుకొనుటవసరము. సర్వాధార భూతుడగు రైతు ఒక ప్రక్క జమీందారుల మధ్య, మరొకప్రక్క ఆర్థిక లోపమున, చిక్కి, నలిగిపోవుచున్నాడు. వీటినుండి తప్పించు మహానుభావు డెవరు? బొబ్బిలి సంస్థానమునుండి వెంకటగిరి సంస్థానము వరకుఎవరికొరకు కృషిచేయుచున్నాడో, వీసమస్యమీద కృష్ణజన్మస్థాన మలంకరించెనో, వీసమస్యకై ఉద్యోగమును విసర్జించెనో, అట్టి రంగనాయకులుగారే నెల్లూరు, గుంటూరు జిల్లాలు గొడ్డుబోలేదు. ఆర్థికవేత్త? విద్యావంతుడు, రైతు కార్మికుడైన రంగాగారినివదిలి మరొకనిని రావయ్యా-రామయ్య అని రైతుబిడ్డడు అనగలడా? కనుక మనలకు జీవితమును ధారపోయుచున్న శ్రీ గోగినేని రంగనాయకులుగారికి తప్ప మరొక్కరికి మీ ఓటు నివ్వకుడు. రైతు సోదరులారా? సర్వకాల సర్వావస్థల మనకొరకు కృషి చేయుచున్నది ఒక్క రంగడే.

24-10-34 సూర్యదేవర సంజీవరాయణం

తుమ్మపూడి

1. మాకాంగ్రెసు సాంఘిక వాదులు హింసావాదులు కాదు: కాంగ్రెసు యొక్క అహింసా ప్రతిజ్ఞనే పాలింతురు.

2. వెన్వెంటనే కాంగ్రెసు యొక్క కార్య ప్రణాళికనే మాకాంగ్రెసు సాంఘిక వాదులు తల దాల్చెదరు గాని, తమ స్వకీయ ప్రణాళికను కాంగ్రెసు పేర ఆచరణయందిడ ప్రయత్నింపరు.

3. ఇప్పటి రైతు జన సామాన్యము యొక్క ఆస్తిపాస్తులవలన కలుగదగు లాభముల కేమాత్రము ఆటంకము ఇప్పుడుగాదు గదా యికముందు కూడ మాసాంఘిక వాదుల కార్య ప్రణాళికవలన కలుగ జాలదు. పైపెచ్చు రైతులు యికముందు హెచ్చుగా శుభప్రదు లగుదురు.

4. జమీందారీ రైతులకుగాని, పన్నెంటు రైతులకుగాని యిప్పుడు అనుభవ సిద్ధమగుచున్న సౌకర్యముల కేలాటిభంగము సాంఘిక వాదుల ప్రణాళిక వలనగాని, ప్రచారమువలనగాని కలుగ జాలదు.

5. జమీందారులు యేలాంటి జాతీయ సేవ జేయక ప్రజోపయోగకరమగు పనియు జేయక కోట్లకొలది ధనమును రైతుల నుండి శిస్తులుగా సంపాదించ కాదనియే మేము తెల్పుచున్నది. ఈకోర్కకే జమీ రైతు లెల్లరు అంగీకరించుదున్నారు.

(6) ప్రభుత్వముయొక్క సర్వతోముఖమైన సహాయమును, ప్రజలభ్యుదయాభివృద్ధి బోర్డి, బొబ్బిలి, వెంకటగిరి వగైరా జమీందారులు, కోటీశ్వరులు, పంచదారవగైరా ఫాక్టరీల స్థాపించుకొని, తద్వారా కట్టలకొలది కోట్లకొలది రూపాయల లాభమును తామె పొందుటతగదని మాసాంఘిక వాదులు పల్కుచున్నారు. అట్టి ఫ్యాక్టరీలను, జిల్లాబోర్డులు, రాష్ట్రీయప్రభుత్వము, సహకార సంఘములే స్థాపించునో, వానివల్ల కల్గే లాభాలు ప్రజలకే కలుగునని మావాదన. ఈ ప్రణాళిక మా కాంగ్రెసువారెల్లరికి వచ్చినదియే.

7. ఇప్పటికి భూవసతి లేనివారికి శ్రీ బొబ్బిలి రంజాగారి మాదిరిగా, కక్కుటితి పది యీనాందారులనుండి భూమి లెవ్వీధముగ నైనను యిప్పింప ప్రయత్నింపరు. మా సాంఘిక వాదులు ఇప్పటికే సాగునందున్న భూమికి దాదాపు సగ భాగముతో సమానమైనట్టి, సాగుకు పనికివచ్చు ప్రభుత్వపు బంజరు భూములు కలవు. వాటిని సహ సంఘముల ద్వారా భూవసతి లేని వీరి ప్రజలకు ప్రసాదించ వలెనని మేము కోరుచున్నది. ఇయ్యదియు సర్వజనాంగీకార మగును.

క్రిందటి పదకొండు సంవత్సరాలనుండి రైతుల జీవ్మాళి వృద్ధికొరకై నాళిక్తియుక్తుల నెల్ల నుపయోగింప ప్రయత్నించుమండగా, జస్టీసు పతి ప్రచారకులు నేను రైతుకుచేయు తలపెట్టుమన్నా నని మాపింపుట ఎవ్వరికేనచ్చును? రైతులపై తాలీల పురిగొల్పుటో వచ్చువాడనుట యెవ్వరు నమ్మెదము? జమీందారీ పద్ధతి పోవలెననియు, శిస్తు భారము తగ్గవలెననియు, భారత ప్రభుత్వపు దిగుమతి సుంకాల భారము రైతులపై యిప్పటివలె మితిమించి పడరాదనియు, విదేశీయులు, కర్మకులు రైతుల ధాన్యాల అమ్మకములో వినియోగించుటలో యిప్పుడు పొందుచున్న విపరీతపు లాభాలు తగ్గవలెననియు నాబోంట్లు కోరుచుండుట రైతుల మేలుకొరకేగదా! బలవంతులైన జమీందారుల ప్రభుత్వోద్యోగుల తమ క్రింటి చూపులకే వశరోతుల చేసుకొని, యిప్పటివలె రైతులకు అష్టకష్టముల కల్గించుచుండుటకై, రైతుసంఘాలను కాసనసమ్మతముగా స్థాపింపమేను పూనుకొనుట రైతుల లాభమునకేకదా! రైతులు కూలీల మధ్య యేలాంటి సంఘర్షణలు, ఇకముందు జస్టీసుపార్టీ జమీందారీ బృందములవలన కల్గింపబడకుండుటకు, కార్మికకర్షక సమ్మేళనము కల్గించుటకే గదా, ఇరుపక్షాల ప్రతినిధివర్గముతో కూడు కొనిన సంఘాల నేర్పరచవలెనని మేము కోరుచుండుట.

రైతుసంఘ సేవకులిట్లు రైతులమేలుకే కాంక్షించి, కృషిచేయుచూ, కాంగ్రెసు మహాసంస్థ యొక్క కార్య గీతములపాడుచూ, మహాత్ముని అహింసా ధర్మమును పాటించుచూ, దివంగత దైన చిత్తరంజనదాసుని రైతుసంఘ నిర్మాణ సూత్రముల గమనించుచుండగా, తమకు వంశ పారంపర్యముగా, అక్రమముగా సంక్రమించిన జమీందారీ చక్కులు పోవునని భయపడుచున్న జమీందారులు, వారికి వశంగతమైన జస్టీసుపతి మువారు కల్గించు అపోహలకు, చేయు దుష్ప్రచారములకు, రైతులుకాని, తదితరులుగాని లొంగిపోరు, లొంగిపోరాదు.

కరాచీ కాంగ్రెసుయొక్క ప్రాథమికసూత్రాల ప్రణాళికయే ప్రస్తుతము కార్యాచరణకు ప్రతి కాంగ్రెసువాదికి ఆదర్శప్రాయము. ఆ ప్రణాళిక తనకేవో కష్టాలు నష్టాలు కలుగజేయు చుమకొను జమీందారులు, వారి యనుచరులే రైతులకు విరోధులు. ప్రజాసామాన్యమునకు విరోధులు. వారిమాటలువినక, ప్రజాసామాన్యమెల్లను నవంబరు 10 తేదీన కాంగ్రెసు అభ్యర్థివను వాకే ఠక్కు వోటుల నొసంగి, రైతుల యువ్యమును, కాంగ్రెసుసంస్థలను, మహాత్ముని స్వరాజ్య ప్రణాళికను బలపరచ వలెనని యెల్లరను ప్రార్థించుచున్నాను.

జమీందార్ రైతు అభ్యర్థులనికి అరిష్టము.

నూలాము పేటు యూనియన్ బోర్డు ఎలక్షన్లో పని చేయకుండుటకుగాను ఎట్టిటువంటి జిల్లాజమీందార్ రైతు సంఘాధ్యక్షునికి అరిష్టవాంతు వెట్టిరని తెలియుచున్నది.

నవంబరు 10 తేది అసెంబ్లీ ఎన్నికలగుటచే ఎన్నికల స్పెషలు సంచిక నవంబరు 6 తేదీ వెలువడును.

జ. రై. సంపాదకుడు.

జమీన్ రైతు
శుక్రవారము.
2-11-1934

నవంబరు 10

అసెంబ్లీ ఎన్నికలు నవంబరు 10 తేది జరుగనున్నవి. ఎన్నికల ఘోష ప్రతిచోట గింగురమని పోవుచున్నది. కాని మమ్ముల చూడలేను మమ్ములచూడలేను, అను వారుకూడా లేకపోలేను. ఇది యదార్థముగా ఆలోచించిన అభ్యర్థుల పనిగాదు. ప్రజలయొక్క కార్యము. తమ ప్రతినిధిగా ఎవరిని పంపిన సభలలో తమ కష్టనిష్ఠూరముల నిర్భయముగా, నిర్మొగమాటముగా జంకుగొంకు లేకుండా చెప్పగలరను ధైర్యమున్నదో వారినే ప్రజాప్రతినిధులుగా పంపుకొనవలెగాని, మొగమాటముల చేతను, బంధుత్వముల చేతను, ఇతర కక్కుర్తుల చేతను ఇట్టి మహదవకాశమును చెడగొట్టుకొనుట మానవ ధర్మముకాదు.

ఈమధ్య యుగములో స్వార్థపరులు, ఇట్టి ప్రజాప్రతినిధి సంస్థలలో దూరుట వలన ప్రజలు తమ విధ్యుక్త ధర్మముల మరచి ఇతర పలుకుబడులనే ఎన్నికలలో ఉపయోగ పెట్టుకొను చున్నారు. స్వాతంత్ర కాంక్షచే ప్రజలు పరితపించి పోవు యీ దినాలలోగూడ ఇట్టి మూఢాచారములనే అనుసరించుట నాగరిక లక్షణముకాదు. ఇంకనైనను నూతన యుగ ధర్మముల ననుసరించుట అత్యంతావసరము.

ఇకమీదట ఓటర్లు స్వార్థకాంక్షకు దాసులుకారాదు, ఇతర మొగమాటముల మనస్సుకు రానీరాదు. దేశావసరముల, ప్రజాభీష్టములనే మనస్సున నిడుకొనవలెను. ఎన్నికలలో నిలబడువారి పక్ష యోగ్యతలు, వ్యక్తుల సమర్థతలు గమనించి నిలిచిన వారిలో ఎవరెక్కువ దేశముకొరకై పాటుబడెదరో వారినే తమ ప్రతినిధిగా వరించవలెను. ఇతర దేశములలో సైతము అభ్యర్థులు ప్రతి ఓటరును దర్శించి ఓట్లు సంపాదించుట లేదు. ఏఅభ్యర్థిగాని తాను పోటీచేయునపుడు తాను ఆయాసంస్థలలో చేయబోవు కార్యక్రమమును, తన పక్షాశయములను పత్రికలో ప్రకటించును. ఆ యవకాశమునే ప్రజలు వినియోగించుకొని తమకు యోగ్యుడైన ప్రతినిధిని ఎన్నుకొనెదరు. మన దేశములోవలె మారిదిరి ప్రతిఓటరును పెండ్లికి పిలుచునట్లు పిలిచెడు మర్యాదలేదు. ఈదేశములో కూడా ఇకమీదట ఇట్టి దురాచారమును మాపుమాపకున్నచో ఎన్నికలందు ఎట్టి అయోగ్యుడైనను డబ్బును వెదజల్లిన వాడే నెగ్గగలుగును గాని ఎట్టి నిసిత యోగ్యుడు కూడ ప్రచార ఖర్చుల క్రింద వేనకువేలు ధారబోయనిచో నెగ్గుట కష్టసాధ్యము. ఈపద్ధతిని ప్రజలు అములు పరచనందుననే ప్రజాశయ విరోధులగు జమీందార్లు ప్రజాసంస్థల్లో దూరి ప్రధానస్థానముల నాక్రమించుకొని అధికారముల చలాయించుచున్నారు. వీరి యోగ్యతను, సమర్థతను, ఆశయముల జూచి ప్రజలు మురియలేదు. నిర్బంధము లొకవంక, ధనకాంక్ష నొకవంక, ఇతర మొగమాటముల, పలుకుబళ్ల నొకవంక వినియోగించి, అమాయక ప్రజల మోసగించి తెఖ్ఖులనెక్కిరి. తెల్లని వన్ని పాలు, నల్లనివన్నీ నీళ్లు అనుకొను విద్యాగంధములేని అమాయక ప్రజలు, టక్కుటమారముల నెరుంగరు. వారి కష్టములేవో, నివారణ మార్గములేవో వారెరుగరు. అట్టి వారిచేత కూలికి విషము తాగించుచున్నారు.

తమ్ము బంధించు త్రాళ్ల తాము తెచ్చుకొనునట్లు చేయుచున్నారు. ఈ కారణమువల్లనే యోగ్యులు క్రిందబాటయు, అయోగ్యులు ప్రబలుటయు కాంచుచున్నాము. ఇకమీదట గట్టిగా యీ విషయముల నాలోచించవలెను.

ప్రస్తుతము కాంగ్రేసు, జస్టీసు పక్షముల తారతమ్యతలగూర్చి కొంచ మాలోచింతము. నేడు హిందూదేశమునకు నిజముగ ప్రాతినిధ్యము వహించగలిగిన త్యాగసంస్థ కాంగ్రెసొక్కటే! జస్టీసు పక్షము తమ, తమ బంధువుల, ఉద్యోగాల కొరకును, స్వంత పొట్టకొరకును ఏర్పడినసంస్థ. కావుననే ధన వంతుల గు జమీందార్ల వాతబడి కడుపు పూడ్చుకొనుచున్నది. జమీందార్లు జస్టీసు పక్షమును కొనివేసిన వెనుక కాంగ్రెసుతో సంబంధములేని ప్రజలు సైతము ఈ ఎన్నికలలో కాంగ్రేసు అభ్యర్థులనే బలపరచక తప్పినదికాదు. కాంగ్రేసువారు ప్రజల కొరకై ఎట్టి త్యాగమునైనను చేయగలరు. ఎట్టి కష్టములనైనను పడగలరు. జస్టీసుపార్టీయో ఎక్కడ తమకు లాభముంటె అక్కడపద్దలి, పక్షము మార్చుకొని, మానవనీతి గోల్పోయి సంకుచితాశయములతో మెలగెదరు. కావున ప్రజలు ఈ రెండు సంస్థలవారిని గమనించి రేపటి ఎన్నికలలో అన్ని పక్షములవారును కాంగ్రేసు అభ్యర్థులకే ఓట్లనిచ్చి గెలిపించవలెను. కాంగ్రేసుకు వ్యతిరేకముగా ఈరాష్ట్రమున నిల్చిన అభ్యర్థులాదరు వీరంగు పూసుకొన్నను స్పష్టముగా జస్టీసువారే! జస్టీసుపక్షమని చెప్పుకొన్నచో దేశంలో ఉప్పు నీళ్లు పుట్టవుగాన ఇతర బిరుదుఖాలు తగిలించి ఓటరుల మోసగించ జూచుచున్నారు. ఓటర్లు యీ సమయమున తమ విధ్యుక్త ధర్మము నెరిగి, తమ్ము దర్శించలేదని, ప్రయాణ సౌకర్యములు లేవని, పనులదినములని, జారిపోజూచక, ఇది మీ కష్టసుఖములకు సంబంధించినదని, సరియగువారిని పంపనిచో రేపు నష్టముల నల్గురితోపాటు తాము అనుభవించక తప్పదని అనుకొని, మీమీ గ్రామ ఓటర్ల నందరిని లేగొట్టి, ఒకరొకరు కలబలుకుకొని, పోలింగుస్టేషనులకు వెళ్లి మీ మీ జిల్లా తరపున కాంగ్రేసు అభ్యర్థులుగా నిలబెట్టిన నాయకులకు ఓట్లనిచ్చి మీ మీ కష్ట నివారణోపాయముల జూచుకొందురు గాకయని కోరుచున్నాము.

అసెంబ్లీ ఎన్నికలు
నవంబరు 10 తేది

ఓటర్లు
గోగినేని రంగనాయకులు గారికే



తమఓట్లు నివ్వవలెను.

గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు

చంద్రమౌళిగారి ప్రకటన.

ప్రభుత్వము పెట్టిన భిక్షతోనే తృప్తిపొందు మందు పార్టీ అభ్యర్థికి, కాంగ్రెసు అభ్యర్థికి, పోటీ జరుగుచున్నది. జస్టిసుపార్టీకి చెందిన సర్. మహమ్మదు ఉస్మాన్ గారు లాఠీ చార్జి దినములలో పెట్టి సహాయము చేసినది మీరు మరచితిరా? జస్టీసు పార్టీ ఆదర్శమేమిటి? ఉద్యోగములకై తంటాలు పడుటయేకదా? ఎన్నికలలో విజయమొందిన మరుక్షణముననే తాము ప్రజా ప్రతినిధులమని మరచి పోవుదురు. రావు బహదూరు కొండ [illegible] రామయ్యచౌదరి గారు జస్టీసు పార్టీ అభ్యర్థిగా నిలువబెట్టబడెను. మన ప్రభుత్వము తరపు [illegible] దుండుకొనిన చాలును. [illegible] ఎవరికి ఓటు చేయవలెను? ఉద్యోగములకై తంటాలు పడెడు, ప్రజాసామాన్యముతో సంబంధము లేనివానికా, దేశ

రామయ్యచౌదరిగారు

అసెంబ్లీ సభ్యులుగా నిగ్గెదరా?

గూడూరు తాలూకావారు రామయ్య చౌదరి గారికి రానున్న యెన్నికలలో సహాయపడవలెనని యీక్రింది యుత్తరమును వ్రాసియున్నారు. చౌదరీ గారి పరిస్థితులు తృప్తికరముగా నుండిన వారికి తోడ్పడెదరు.

"చౌదరిగారూ! తమరు ఏజెంట్లనిమిత్తం స్వతంత్రలో ప్రచురింపించిన వ్యాసాన్ని గమనించాము. తమ రెడ్డోయింతగా ప్రార్థియ పడుచుంటే, వీలయినంత సహాయము చేయాలనే యుండి మాకుగూడా. కాని తమరెవరో, మీ పూర్వోత్తరం ఏమిటో, మాకు, అనగా మావీ రెండ్లకు కాస్త తెలిస్తేగా పదిమందికి నచ్చచెప్పి ఒకటో అరో ఓట్లు యిప్పించడానికి.

నౌకరుల నిమిత్తం ప్రచురించినట్లు వ్రాసారే, మామంచిచెడ్డ మీకేంతెలుసునయ్యా యితరులకు చెసేందుకు. రంగాగారన్న మాకు చిరపరిచితులు తరచుగా మావూరికి వస్తూవుంటారు. వారంటే యిప్పటిచాలా గౌరవముకూడాను. రయితులవిషయంలో వీలాపాటుపడేంది మాకుబాగా తెలుసునుగాని మీ ప్రచురణచూస్తే మాకంటే మీరు ఒకవేళ యీపదవికి తగియున్నారేమో అని సందేహమెస్తుంది. కాని మీగుణ గణాలు మాతాలూకావారికి పొత్తిగా తెలియవు. మీ పేరిటివరలో యెప్పుడు, యెచ్చట అగుపడింపలేదు. గోడమీద పిల్లిలాగ గుటేలుమనీ కేకే వేంటి మీ కథ. కాస్తా వ్రాస్తేగా యెవరికైనా నచ్చినట్లయితే మీకు ఓ టిచ్చేందుకు.

జగమెరిగిన బ్రాహ్మడికి జంధెమెందుకన్నట్లు రంగాగారి విషయంలో ఏమి వ్రాయబనిలేదు. కాని, మీరు కొత్తబిచ్చగాళ్లే! కాస్త యిప్పటికైనా తమరిదేదేశం, యేవంశం, యేపార్టీ, అభ్యాసం అయిందా, మొదలయినవి వ్రాస్తే మాకు కుతూహలంగావుంది సహాయంచేసేందుకు.

యింకొకవిషయం- ఆంతర్యం-యెప్పటికప్పుడే ప్రచారం ఫలితములు రిపోర్టులు పంపుతున్నారే, దీనిబట్టి ప్రచారం చాలా తంత్రంగావుండాలి కదూ? ఏజంట్లకు కష్టాలకుతగినఫలితాలుంటాయా? ఓటర్ల కేమయినా ఆశపెట్టుచున్నారా? యేమాత్రం? యిదిగో! మనపార్టి నిగ్గితే టీపార్టీ వుంది కదూ. యివన్నీ వ్రాయకుంటే ప్రచారానికి యేలాగు కదలడం. యిప్పట్లో మీద్వారా వుద్యోగ పరుస్యకొంచం సాధ్యయిందన్నమాటే? సైనంగతులు దయచేసి మరు టపాలో వ్రాయండి నిరుద్యోగులునోరు తెరచుకొనివుంటారు అందాక.

-గూడూరు విలేఖరి-

ప్రజల హక్కులను సంపాదించుటకై పట్టుదలతో కృషి సల్పుచున్న కాంగ్రెసు అభ్యర్థియగు రంగనాయకులు గారికా!

నిర్బంధవిధానమువలన పల్నాడు ప్రజ పొందిన ఘనకష్ట కళంకము కలుగ లేదని వెల్లడించవలయును. మాతృదేశ స్వాతంత్ర్యమునకై స్త్రీ పురుషులు వేలకొలది లాఠీ ప్రయోగమునకు గురియైన సంగతి మరువరాదను. కాంగ్రెసుకు ఓటుచేయుట యనగా, దేశ స్వాతంత్ర్యముకు ఓటుచేయుటయని యర్థము. గుంటూరు నెల్లూరు జిల్లాల ఓటరులందరు కాంగ్రెసు అభ్యర్థియగు రంగనాయకులు గారికే ఓటుచేసి జాతీయ స్వాతంత్ర్యపతాకమును నెగురవేయుటకు సాయపడవలెను.

ఎస్టేటు తాలూకా జవాను డిస్మిసు.

మాలూరు ఎస్టేటు పంచాయతీ బోర్డు ఎన్నికలలో ఇద్ది వీరాస్వామయ్య(ఆదికాంధ్ర)రైతుపార్టీ అభ్యర్థికి ఓటిచ్చినందుకు, ఓటిచ్చిన తెరువాసే, సాలిగ్రామ స్టేషనుదగ్గర యుండిన దివాను పేష్కారు గారిచే డిస్మిసు చేయబడెను.

అసెంబ్లీ ఓటరులకు

నవంబరు 10 తేదిన

చదువుకున్న ఓటర్లు రంగనాయకులుగారి పేరుకుఎదుట క్రింది మాదిరి గుర్తునే పెట్టవలెను. ఒకపేరుకు ఎదుటమాత్రమే పెట్టవలెను. రెండుగళ్లకుఎదుట పెట్టిన చెడిపోవును. సదరుగళ్లకు దాటివచ్చునట్లు గుర్తుపెట్టినచో చెడిపోవును.

అభ్యర్థుల పేర్లు.	ఈక్రిందిగడిలో మార్కు పెట్టవలెను.
రామయ్య చౌదరి, కొసరాజు.	
రంగనాయకులు, గోగినేని.	X

సి. వి. నరసింహారావుగారికి బహిరంగ లేఖ

(1) తమను 10-వ వార్డు ఎలెక్షన్ ప్రచారములో సుబేదారుపేట అటుంచి తక్కిన అగ్రహారములలో గల విద్యాధిక ప్రముఖులతో తమయన్నా మరియొక పెద్దమనిషిన్ని సెప్టంబరు 28 తేదిన చేసిన ప్రచారంలో పదరు ప్రముఖులు మీకేరుమెక్ ఓటు విషయం అడుగగా వైస్ చేర్మెన్ విషయము మాత్రము కేబాల వారి ప్రక్కచేసివచనియు, అధ్యక్ష నియామకములో ఈవార్డులోని ప్రముఖులని చెప్పినట్లు పోతానని ప్రమాణముచేసి సదరుఓటర్ల పాయమున కాల్వాండితిరి. అప్పుడు మరియొక విషయం గూడ వాగ్దానము చేసితిరి. "తక్కిన బ్రాహ్మణ సభ్యులు ఎటులోయిన తాము అటుపోయెదమని"గూడ వాగ్దానము చేస్తిరి.

(2) నేడు వినుటలో ఓటర్లకు చేసిన వాగ్దానమునకు భిన్నముగా వ్యతిరేక పక్షములోచేరి వ్యతిరేక అభ్యర్థిని బలపరుచుచూ తమ అక్షరములతో ఒక మానిపెస్టోను వ్రాసినట్లును దానిలో తాముగూడ చేవ్రాలు చేసినట్లును తెలియుచున్నది.

(3) అట్లు తాము వ్రాసి చేవ్రాలు చేసినది నిజమైనయెడల తాము ఆవాదు చేసిన ప్రమాణ మేమైనట్లు? తాముదాన్ని తిరస్కరించినట్లేనా?

(4) తాము బి. ఎ. ఎల్. టి. చదివినవారు, విద్యాధికులు, టౌను కొఅపరేటివ్ సొసైటీ సెక్రటరిగాయుండి సం॥ 1 కి రు 1000/- ల గౌరవభృతి పొందుచున్నవారలు.

(5) విద్యాధిక ఓటర్లఎదుట ఆవాదుచేసినప్రమాణమునకు వ్యతిరేకముగా మీరు ప్రవర్తించెదెడల చెంటనే రాజీనామాచెట్టి తమ సేటి పక్ష అభ్యర్థిగా పోటీ చేసినఎడల బాగుండును.

(6) మరియు తాము మునిసిపల్ సభ్యులుగాయుండి పనిచేయుటకు తీరుక గూడలేదు. పిల్లలకు హైస్కూలులో చదువు చెప్పవలెను. టౌను కొ అపరేటివ్ సొసైటీ కార్యదర్శిగా జవాబుదారీ వహించి బోలెడు లెక్కల చూడవలెను. మీరు కొన్నిలులో యుండుట యజ్ఞోపవీత కమిటీ రూల్సుకు వ్యతిరేకం గూడాను.

(7) కాబట్టి తాము తమరుండు సైవిషయములకు స్వయముగా జవాబుదయచేసి చెర్మేన్ ఎలెక్షనుకుముందే రాజీనామా యొసంగి తమ వాగ్దానము దక్కించుకొన ప్రార్థన.

పెల్లూరు మున్సిపాలిటీ 10-వ వార్డు ఓటరు.

పాలెంకోట కేసు

పాలెంకోట ర్యైతులమీద పోలీసువారు పెట్టిన ర్యైటింగు కేసు గూడూరు జాయింటు మేజస్ట్రేటుతోనివేయగావెంకటగిరిఎస్టేటువారు హైకోర్టులో రివిజన్ పెట్టిరి. గత 30 తేది రివిజన్ పిటిషన్ త్రోసివేయబడెను.

ఎలక్షన్ ఉద్యోగాలు.

మునిసిపల్ చేర్మను ఎలక్షన్ ఉద్యోగాలు చాలా జోరుగా జరుగుచున్నాయట: పాలకొన్నిలర్లు ఆకులు పడతబడ్డాయట. ర్యైత్వకొన్నిలర్లు చీటీ వ్రాసిపంపితే చాలట వెంటనే ఆపాయింటుమెంటు వుత్తర్వులు. మూవైర్ వైజరుగారు, నూడ్లు యిన్స్పెక్షనులో అసిస్టెంటును మార్కుచేసు కొనడంతప్ప యేమిచేయ్య లేకపోయినా, ఈవుద్యోగాల విషయంలో బలే యాక్టివ్‌గా వున్నాడట.

(ఒక విలేఖరి)

శ్రీయుత కొండా వెంకటప్పయ్య ప్రభృతులు నెల్లూరుకు 4 తేది వచ్చి రంగాగారికి అసెంబ్లీ ప్రచారము కావించెదరు.

నెల్లూరు మునిసిపల్ చేర్మను ఎన్నిక 9 తేది జరుగునని తెలియుచున్నది.

భారతీదేవిగారి ఆరోగ్యము

రంగనాయకులుగారి ధర్మపత్ని భారతిదేవిగారికి ఈవారములో కొంత తొందర కలుగజేసింది. నిన్న నేడు 9 గంటలకు నెమ్మదిగా యున్నది గుంటూరులో డాక్టరు చలపతిరావుగారు చికిత్సచేయుచున్నారు.

ర్యైతుల వీరావేశము

నవంబరు 10

(నెల్లూరు వెంకట్రామానాయుడు)

(బొబ్బిలి కథమాదిరి)

నూటికియెనభై ర్యైతుజనానికి - కూటికిదిక్కేదీ
అర్ధికమాద్యం ముంచేస్తుంటే - అడిగే దిక్కేదీ
పండినపంటకు ధరలేకుంటే - పలికే దిక్కేదీ
సయాంబియ్యము దిగుమతి యాపను-సరియగుదిక్కేదీ
పండిందంతా పన్నులికేస్తే - పల్కేదిక్కేదీ
ర్యైతుకొంపలు కూలుతు ఉంటే - ర్యైతుకుదిక్కేదీ
డెప్పుపన్నును తీసివ్వమని- చెప్పేదిక్కేదీ
పోస్టుకార్డుల కాణి చేయమని- పోరే దిక్కేదీ
ర్యైలుచార్జిలు తగ్గించమనే - ర్యైతుకుదిక్కేదీ
సామాన్యప్రజ చదువుకు పోరూ - సలిపే దిక్కేదీ
యంబరమ్ముల సభలకుబంపితే - ఏమిచెయ్యగలరు
నోరూవాయీ లేనిబొమ్మల - తేరుకుకట్టండీ
రాత్రీపగలు ప్రజర్యైపోరే - రాతునుపిలవండీ
ర్యైతురుణాలబెట్టి కష్టముల - రచ్చచేయువాడు
శిస్తుతగ్గుదల సేయుట విధియని - చింతసేయువాడు
జమీందారుల దుండగంబుల - సహాయింపనివాడు
సీమకుబోయి చదువులచదివి - శిక్షణ బడశాడు
జంకిగొంకూ లేనివాడు - సరసుడు మొనగాడు
ర్యైతులపాలీ దీనబాంధవుడు - ర్యైతురక్షకుండు
రంగనాయకుడు ర్యైతుబాంధవుడు - ర్యైతు క్షేమకరుడు
అతనిబంపుట భారతసభకు - అన్నిటక్షేమంబు
అతనికిమించిన నాయకుడేడీ - ఆంధ్రదేశమందు
ర్యైతుకష్టముల నెరిగినవాడు - ర్యైతే అయినాడు
పదియవతేది వస్తున్నాది - పండగమన కద్దీ
మొగమాటాలకు జంకవలదురా-మోహముపడవలదు
పాడుపొట్టను చూడవలదురా - పదిమందినిజూడు
భార్యాబిడ్డల కొరక్కైనిపు - బానిసవయ్యేవా
భార్యాబిడ్డలు అడ్డురారురా - పాపపుశిక్షణలో
కంట్రాక్టులు అడ్డురారురా - కాలుని దండనకు
భూములబుట్రా వ్యామోహములు-పుణ్యముతేబోవు-
సరకుపముకు పొయ్యేదారులు - నాయనా
మేల్కొనరా
లక్షలాదిగా ప్రజలకీడు నీ - లాభముజూడకురా
బంధుప్రేమలు పదియవతేదీ - పాటించకు రన్నా
పిల్లామేకకు చెమపోదారుల - మెలగరాసుమవము
పిల్లామేకా చల్లగుటే - వేదగంజెచాలు-
రంగనాయకుల గెలిపించాలె - లాభముపొందాలె
ర్యైతుకష్టముల తీర్చుకొవాలే - ర్యైతు సుఖపడాలే
భూమినినమ్మి చెడినవాడు - ఈ భూమిలోనలేడు
ర్యైతుబాగుకై యత్నించుదము - ర్యైతు క్షేమకరము
అన్యాయార్జిత మెప్పుడునిల్వను-అడంగుబొడుగుపోను
కష్టార్జితమే కడకునిల్చురా - కడకు న్యాయమూరా
కావుసదోచన సేయనలదు - నీ క్రమముపీడవలదు
పదిమందితో చావుబతుకులో - పెండ్లిసమానంబౌ
పదిమందిలో కీర్తి ప్రతిష్టలు - పరువును పెంచేను
పదిమందిలో వెలితి ప్రసంగము - పరువుబోవుగదరా
లేరా సోదరా, లేరా తమ్ముడ, లేరా పోవుదము
పోలింగులకుపోయి ఓట్లను -పొల్లుబోవనీక
రంగాగారికె యిచ్చినత్తము - రారాపోదాము.

ఇదేనా రైతుబిడ్డ దేశభక్తి?



కృష్ణజిల్లా జమీన్‌రైతు సోదరులకు విజ్ఞప్తి

మామక జిల్లాలో చాల భాగము జమీన్దారియిలాకై యున్నారు. జమీన్దారుల కష్టములకు మితిలేకుండనుండి బహిరంగముగా కష్టముల చెప్పుకొనుటకైనను దిక్కులేని స్థితిలోనున్న యిట్టిపరిస్థితులలో మనల రక్షించి ఓదార్చుటకు మన జమీన్దారియిలు పత్రిక వెలువడుట సంతోషదాయకము. లోగడనే వెలువడిన పత్రిక తగిన సహాయ సంపత్తి కొరవచే ఆగిపోవలసి వచ్చినది. అదృష్టవశమున దానిల ఈ దారమున స్వంత ముద్రణాలయము యేర్పడినది. ఆంధ్రదేశమున పత్రికలెన్ని యున్నను మనపాలిటి సహాయకారిగా నుండు పత్రిక మరియొకటిలేదు. యిందులకు నిరంతరము కృషిచేసిన వెల్లూరు వెంకటాద్రినాయుడు గారిందరియు ప్రశంసార్హులు. గాన ప్రతి జమీన్ గ్రామమున కొక పత్రికనైనను తెప్పించి మన కష్టనష్టముల పత్రికా ముఖమున వెల్లడించి ఉద్యమమునకు తోడ్పడగోరుచున్నాను.

ఘంటశాల
24—10—34

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య.
అధ్యక్షుడు
కృ. జ. జ. రై. సంఘం.

వెంకటగిరి శాసనసభలో.

సభ్యులు కోరిన ప్రశ్నలు.

(మా విలేఖరి)

ఈక్రింది ప్రశ్నలకు వచ్చేసభలో సమాధానములు చెప్పవలసినదిగా కోరబడిరి:—

1\. వేదాంతాచారిగారు ఎస్టేటుఉద్యోగములో ప్రస్తుతమున్నారా లేదా?

2\. వెంకటగిరి తాలూకా తహశీలుదారుగారు కొసరాజు రామయ్యచౌదరి బి. యె. బి. యల్., గారికి ఓట్లు యివ్వించమని లేఖలు వ్రాసిన సంగతి నిజమేనా?

3\. చౌదరిగారి తోపాటు తెనాలి విశ్వవిద్యాలయములోనే ఈ తహశీలుదారుని వారుకూడ చదివినందు వల్ల వారి వకీలు పరీక్షకీరికి నోచకుండిరి కాబోలు?

4\. గవర్నమెంటు జీతం తినే కరణాలను ఎలెక్షన్లలో జోక్యంకున్ను కోమని వ్రాయడం, తప్పుగాదా?

(5) కలెక్టరు ఉద్యోగం చేసివచ్చిన దివానుగారు ఈలా వ్రాయించడం, లేక ఆమోదించడం సరియేనా?

6\. వెంకటగిరి తహశీలుదారుగారు సదరు వెంకటగిరి దర్శి—లి వగైరా గ్రామములనుండి ఏమైనా కట్నములు చదివించ బడెనా. ఆ మొత్తమెంత?

7\. కంపెన్హల్లకుల ముందు యిచ్చినవారికి బస్తాలు చెత్తవెయ్యడం, వెనుక కట్టినవారికి ఏమిలేకుండా పోవడం? దీనికి కారణమేమి?

(8) దివానుగారు బలిష్టు చేసింది కారణం ప్రకటిస్తారా?

9\. వెంకటగిరి తహశీలుదారు పోలూరు [illegible] కాలలో అఖండమైన [illegible] ఉద్యోగం [illegible] ఉద్యోగం యివ్వడానికి కారణమేమి? అంటే ఈపర్యాయం, తప్పుల క్రిందకు రాని [illegible] ఇటీవల జ. కి. ల వ్రాయడు లేదా?

10\. నూలూరుపేట యూనియన్ ఎలెక్షనులో పేష్కారుగారిని పనిచేయమని దివానుగారు ఉత్తరువిచ్చారా? ఈ ఎలెక్షన్ సందర్భంలో ఎస్టేటువారికి ఎంత ఖర్చు అయినదన్ని, ఎందరికి పాటిని ఊడబెరికినదన్ని ఎన్ని కొత్త ఉద్యోగాలిచ్చినదన్ని, ప్రకటిస్తారా?

11\. పొదిలి, దర్శి తాలూకాలలో సర్వే అయి 9 సం॥ అయినా యిప్పటికి దిట్టం పట్టాలివ్వకుండా యిస్తిఫాలు అములు జరుపకుండా ఎన్నో విధాల రైతుల్ను కంగదొక్కుతూ అనేక రహస్య అక్రమాల చేస్తూ నిరంకుశంగా 9 సం॥లుగా రాజ్యం చేసే దివాను పేష్కారుగారు వారి కంట్రాక్టు స్నేహితులు, పల్లెలమైబడి బి. ఎ. బి. ఎల్. రామయ్య చౌదరి గారికి ఓట్లప్రచారం చేస్తున్నారటనే దీనికిగూడ దివాను గారి అనుమతి కద్దా? ఈ ఎలెక్షన్ క్రింద దర్శి, పొదిలిలో ఎస్టేటువారికి ఎంత ఖర్చుఅయినది నవంబరు 11 లేది ప్రకటిస్తారా?

12\. దివానుగారు ఎలెక్షనులో తాను జోక్యం పుచ్చుకోనని వాగ్దానం చేసెనే అది ఎక్కడ? వారి అనుమతితో యీ ప్రచారం జరుగుచున్నదా? వీరికి తెలియదా? వీరికి తెలియకుండా జరిగితే వీరిక్రింద యధికార్లమైన వీరికి చెప్పనను లేదేమా, అట్లయితే దివానుగారి అధికారం లేమిటి?

13\. ఇంతపెద్ద కల్లోలం జరుగుచుంటే ఎస్టేటుకు, ఐ. సి. యస్, కలెక్టర్ల రాయని నిరాకరిస్తే కిరణంకు అధికారాలు లేకుండా దివానుగా వచ్చారు. కేవలం జీతముమీద ఆశయే కారణమా మరే కారణమైనా కద్దా?

14\. వీరువచ్చి 6 మాసాలైంది కదా? వీరు చేసిన మార్పులేవి?

15\. మామూలుకంటె లక్ష రూపాయలు [illegible] ఫౌర్బుక్రింద ఖర్చు పెట్టించడంలో దివానుగారి అభిప్రాయ మేమిటి?

16\. ఇందువల్ల ఎన్ని చెరువుల రిపేరు నిల్చిపోయినదో, మాగాయిగ్తులు లేక పంటల్నిరాలాడి పోయిన్ని మళ్లే ఎల్లో నాశాయమానాదనే కింగ్‌స్టర్లకు కాబ్లైనదుండ అల్లాడుచున్నారో, అదీ కూడ ప్రకటిస్తారా?

(సశేషం)

ఛట్టిప్రోలుగారికి కొన్ని ప్రశ్నలు.

(డి. రామారావు)

(1) మీరుగతనెల 13 వ తేది నామినేషన్ వేసిన తర్వాత నెల్లూరు కాంగ్రెసు ఆఫీసుకువచ్చి నామినేషన్‌కు ఎవరిచేతనైనా అబ్జక్షన్ పెట్టించమని కోరలి రాలేదా?

(2) స్క్రూటిని రోజున నామినేషన్ త్రోసివేసిన సమయంలోనే రామయ్య చౌదరిగారి మనుష్యులువచ్చి వారి బసకు పిలిచారుగదా?

(3) రంగాగారి వకీలుగారిని ప్రతిమాలి వారిసాయముతో డిపాజిటు విత్‌డ్రా చేసుకొన్నారుగదా?

(4) తర్వాత రామయ్య చౌదరిగారి బసలో డిపాజిటుమొత్తం వారివద్దయివ్వమని కొంత తకరారు వచ్చిందిగదా? మీరు యివ్వకనే తీసుకొని వారి కోర్కె ప్రకారం స్వతంత్ర ఆఫీసులో కార్య కలాపమంతా నడిపి వెళ్లారుగదా?

(5) దీన్నిబట్టి ఎవరో ప్రోత్సహించి కాంగ్రెసు అభ్యర్థికి వచ్చే బ్రాహ్మణ ఓట్లు చీలదీయుటకు మిమ్ముల ఉపయోగించుకొన్నట్లు వినబడే వదంతులు నిజమనే నమ్మటకు మీరేమంటారు?

పై విషయములకు తమ సమాధానమేమిటో తామేయివ్వ ప్రార్థన.

—

సమూహబియ్యం తిరిగమరి.

24-10-34 లేదీన 2400 బస్తాల బియ్యపు మూటలు ఘటమునుండి మద్రాసులో [illegible] అయినట్లు తెలియుచున్నది.

అసెంబ్లీ ఎన్నికల

కదుంకూరు ప్రచారము.

22-10-34 తేదీన శ్రీ॥ బత్తిని పెరుమాళ్లు నాయుడు, పోతుల బుచ్చయనాయుడు, నల తోటు చెంచురామానాయుడు గార్లు పోడవరపల్లి రంగాగారికి ఓటిచ్చుటకుల ప్రచారము చేసిరి. యీ గ్రామములోని పెద్దలు అందరు యిదివరకె రంగాగారికి ఓట్లుయిచ్చుటకు తీర్మానించినామని చెప్పి వారితోకూడా కొండపి పోలింగు స్టేషన్ యిలాకా గ్రామములు, పుప్పలపాడు పోలింగు గ్రామములలో ప్రచారము చేసిరి.

ఒంగోలు తాలూకా

ఒంగోలులో కాంగ్రెసు యెన్నికల ప్రచారము సాగించుటకు శ్రీసాగి విజయరామరాజు, (తాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు) మరుగంటి రామనాథం (పట్టణ కాంగ్రెసు సంఘ కార్యదర్శి) గార్లు పదిమంది వాలంటియర్లతో, భజనలు చేయుచు, యింటింటికి వెళ్లి, కాంగ్రెసు అభ్యర్థియగు శ్రీరంగాగారికే వోట్లు నివ్వవలసినదని ఓటరులకు హెచ్చరించుచున్నారు. నాటికి 80 మంది రంగాగారికే తమ సమ్మతుల నొసగుచున్నారు.

రేపల్లె తాలూకా

శ్రీయుతుల దేశభక్త వెంకటప్పయ్య, నేతి వెంకటపలపతి, కరణం రామస్వామి చౌదరిగార్లు ప్రతి గ్రామమునకు పోయి ప్రచారము చేసిరి. రేపల్లె తాలూకా కాంగ్రెసువారు కూడ ప్రతి గ్రామమునకు పోయి, ప్రతిఓటరును చూచుచున్నారు. కాంగ్రెసుకు వోటిచ్చుటకు ప్రజలు అత్యుత్సాహముతో నున్నారు.

తెనాలి తాలూకా

తెనాలి పట్టణమందును, తాలూకా యందును, రంగాగారికేమి ఎక్కువసంగాని మొలచున్నది. రామయ్యగారి స్వంత [illegible] రంగాగారికి [illegible] కలుచున్నది. [illegible] పార్టీవారితో కలయుటచేత, రామయ్యగారికి [illegible] ప్రచారము చేయుటకు, పల్లెలు [illegible] దేమిలేదు.

అసెంబ్లీ అభ్యర్థుల అసలు సంగతులు.

కాంగ్రెసు వాళ్లంతా గప్చుప్‌లా వున్నారు.

ఎన్నికల ఎక్స్‌ప్రెస్

("సు. శీ.")

వెంకట్రావు:—అయ్యా, రామస్వామి మొదలియారుగారూ ఎన్నికలకేది దగ్గరకొస్తున్నది. సత్యమూర్తిగారు తీవ్రంగా పనిచేస్తున్నారు. ఏమాలకపోయినా సత్యమూర్తే విజయుడౌతాండే ఆయన ప్రతి ఓటరుదగ్గరకీ వెళ్లాడంటే మీకేం అలాగున్నారు.

రామస్వామి మొదలియారు:—ఎవ్వే ఏం లేదండీ. నేనూ ఈవిషయమైయ్యే ఆలోచించుతున్నాను. ఏం తోచటంలేదండీ. నేనూటిపిక కొద్ది ఉపన్యాసాలిచ్చాను. ఆరిగా చెడ్డన్ని చూచా కానండీ, మీలో చెప్తరున్నాను. గెలుస్తానంటనే ధైర్యం పోయింది. ఎక్కడకెళ్లినా పాట్లదురే జస్టిసుపార్టీ అభ్యర్థి నవంగానే, ఆదివాలు పోయినట్టున్నారు. అసలుంటే రెండుసీట్లు మాకు. ఆ రెండూపోతే ఎట్లాగాలని ఆలోచిస్తున్నాం. నేనూ మొదపెట్టాను, ఈపట్ల భిక్ష, సత్యమూర్త్యేక్కడైతే కాస్త చావున్ండేది కానీ వెనక కాంగ్రెసుండిగదా.

నిజమేనండీ ఈరోజుల్లో కాంగ్రెసుమీద గెలవటం దుర్లభం పాపం మీపనేదో మీరు చూచుకోండి ఇంకా చాలావుంది మాడాలి.

అయ్యా, సత్యమూర్తిగారూ మీవ్యవహారల్లా వున్నయండీ. ఇప్పుడే మొదలియారుగారి దగ్గర్నుంచి వస్తున్నాను. మీకేం స్థానంలేదంటాడేంటాయన.

సత్యమూర్తి:— ఒహ్హ్ మిల్లె సిట్యుయేషన్ రౌండు వెల్లా ఇక్కడు. నేను గెలుస్తాను. చుమ్మా చేసికన ఎన్నా ప్రయోజనం. ఇంకా పది దినాలుంటే. చూడండీ కాంగ్రెసు జయం ష్యూరో పార్.

పాపం రామస్వామిగారుకూడా అదే పాట్లు తారు. కాస్త కనిపెట్టిఉండండి. వస్తా. రామయ్యగార్ని కలుసుకోవాలి.

అయ్యా చౌదరిగారూ రాం రాం. ఎట్లా ఉన్నాయి మన ఛాన్సెసు. ఇంతవరకు ఒక ప్రాంత్రము ఓటరున్న కన్నా మీకేమి చెప్పరున్నారా? పేరుచెప్పినా కొంపలీసి ప్రతిష్టలు చెప్పకండేం.

రామయ్య:— అసంగతివారుమాత్ర తెలీదుటండీ. పరేగానండీ మీరు చాలా ఇంగ్లీషు మాటలేవారే ఇంతా మీకేం కావాలి.

రావు:—మీ కెలుకప్పుడున్న వంకరమంచిలో పడివుండన్నా మాకేస్తారున్నారా. అట్లాఉన్నారేం. హుషారుగాలేరే.

రామయ్య:—ఏం చెప్పమన్నారు మా అవస్థలు ఊరూరూతిరిగాం ఎక్కడి వెళ్లినా "రంగాకే ఓటియ్యాలంటు" అనే కట్టడే. ఏదో సందులో సందుచేసుకొని పల్లెల్లో సమారాధన చేస్తా మంటే బదిలవూళ్ల చేస్తా ఉన్నారు అంగాడు ఆరిగాను. విసుకు పుట్టిందండీ.

రావు:—గుంటూరు జిల్లాలో ఏలావుంది?

రామయ్య:—అక్కడ ప్రచారం చేస్తే ఓటు పాట్యులా ఉన్నాయి. [illegible] వాళ్లకెంత తెలిసిందండి పట్టిన [illegible].

రావు:—మరి మీకేదో వాళ్లనీ, వీళ్లనీతెచ్చి ఏదో కలక్షిదులు చేస్తారని చెప్పితే మీమీద ఆశలు పెట్టుకున్నారు కదండీ మరి.

రామయ్య:—నన్నేం చెయ్యమంటారు పట్టాభిగారి వాళ్లనంతా పట్టేరిని. చెయ్యాల్సిన అసత్య ప్రచారాలన్నీ చేశా. ఏదోవిధంగా జిల్లాబోర్డు ప్రెసిడెంటు అవుదామని తిప్పలుపడ్డాను. అదీ అయ్యేలాగులేదు. ఇందులో ఓడంగా వరుస కాస్తా బయటుపడుతుంది. అప్పుడు కేసులు పాతయి, అంతా ఏకమవుతారు. నా రోజులు పరిమితిస్తున్నాయని భయంగావుంది. అయినా రామస్వామి మొదలియారే పోతూంటే నేనాగుతానా. అక్కడికీ ఆభనికంటే ఘనుడవని జాతీయ బిరుదాకూడా వేస్తిని. ఇంతకన్నా ఏంచెయ్యమన్నారు.

రావు:—నిజమేనండీ మిమ్మల్ని చూస్తే నాకు చాలా జాలేస్తున్నది. నేనుపోతా మరి.

రామయ్య:—రంగాగారి దగ్గర కెళ్లుతారా మీరు?

రావు:—లేదండీ వారిభార్యగారికి చాలా సుస్తీగావుంది. వారు తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు తీరికవుండదు.

రామయ్య:—ఎందుకండీ మావాడికంత అనవసర శ్రమ. కాస్త మీరన్నా చెప్పండి ఆ అసలు సంగతి.

రావు:— అయ్యా సుబ్రహ్మణ్యము గారూ స్నాన సంధ్యానుష్టాలయ్యాయా, మీరేదో పాంచజన్యం పూరించారంటేను, పెన్నా, కృష్ణానదులన్నీ దాటుకుంటూ వచ్చా ఎలావుంది ఇక్కడ.

సుబ్రహ్మణ్యం:—ఇప్పుడే అయినాయినాకు ఆ సముద్రంగాలి తగిలే పూరించాను. జస్టిసువాళ్లుకూడా సాయం చేస్తామన్నారు. సత్యం నారు కాకపోతే మరెప్పుడండీ సంభావనా? ఎన్నాళ్లీ పాంచజన్యంలో ఏడవ మంటారు. ఇక్కడ పరిస్థితులేమున్నాయి. రామయ్యగారికే మాత్రం తీసిపోనులేండి, వానోత్తిమీదుగా అవన్నీ ఎందుకు చెప్పిస్తారుగ్గానీ పోయి ఆ "చిత్రగుప్త" ఎన్నికల డైరీ చూడండి. అంతాబోధపడుతుంది.

రావు:— నాగేశ్వరరావుగారు లేరేమండి. కనిపించలేదు. కాంగ్రెసునుంచి ఇంకా రాలేదా?

సుబ్రహ్మణ్యం:—లేదు. దీన్నిబట్టే మాప్రచారం సత్తా తెలుసుకోండి.

రావు:—రాజాగారూ, ఆమధ్య "సమదర్శిని"లో మీరు సరిగా ప్రచారం చేయ్యటంలేదని పడింది వీళ్లా వున్నాయి.

రాజా:—చెప్పేందుకు వీల్లేదు జయాపజయాలు దైవాధీనాలు. ఉన్నశాస్త్రం అంతా ఉపయోగించినా ఆవతలాయన పరశురాముడల్లే ఉన్నాడండీ. ఇప్పుడేం చెప్పలేము శెలవు.

* * *

గిరి:—అయ్యా ఏక్కడ్నుంచీ చాలాదూరం తిరిగి నట్టున్నారే.

రావు:—సమయాని కొచ్చారు. ఇప్పుడే మీ వ్యతిరేకి రాధ్యక్షి రాజాగారిదగ్గరకెళ్లి వస్తున్నా మీరు గెలుస్తాగా ఏమి? అయినా "సాక్షులు" రాజాగారే గెలుస్తారంటారేమి

గిరి:—వారు ప్రస్తుతం మీజిల్లాలోనే తిరుగుతున్నారు. ఇంక మాదాకా రాలేదు. ఏదో సికింద్రాబాదు ఇక్బాల్ వేసిన కాబోలు అయినా నాకధికంగా కాంగ్రెసుబలం ఉందిగా. కాంగ్రెసుకు మంచిదినా లొచ్చినయి. కలకత్తాకు దగ్గిరగా ఇతరులు గాల్చేందుకు వీల్లేదు. వస్తాం.

* * *

రావు:—ఏమండీ రంగనాయకులుగారూ మీకోసం ఎన్నిచోట్లో తిరిగాను. ఎక్కడా కనిపించలేదే ఆ సి. ఐ. డీ. లెట్లా తిరుగుతున్నారండీ? సరేగ్గాని, కాంగ్రెసునేం గెలిపిస్తారా? లేదా?

రంగా:—అయ్యా, రామయ్యగార్ని కలుసుకోలా. ఈ విషయాల్లోవారికే అనుభవం ఎక్కువ.

రావు:—మాశానండీ అయితేవారు మిమ్మల్ని ఇప్లూకెళ్లి నేదల్ల్యుకొని విశ్రాంతికోని బద్ధటు పనికి తయారుకమన్నారే. సరేకానిండీ, అనంతశయనంగారెల్లా ఉన్నారో రాయల సీమలో సామిగారో. వెళ్లాలంటే వ్యవధి లేకుండంటే

రంగా:—అనంత శయనంగారు గెలవచ్చు ప్రచారం బాగానేఉంది. రామక్రిష్ణా రెడ్డిగారూ వారూ చేస్తునేఉన్నారు. ఇక సామి విషయం చెప్పక్కర్లా, ఆంధ్రులంతా వాణిజ్యసంఘం తరపున వారికే పట్నంలో 125 వోట్లెక్కువచ్చినయని వ్రాశారు. దక్షిణాదిన సమానం, ఇక వణుక్కొంగార్ల్లా గెలుస్తాదండీ.

రావు:—ఏలానండీ అటు రిజర్వుబ్యాంకు డిప్యూటీ గవర్నరు పదవి పోయింది. ఇటు ప్రెసిడెంటు కాకుండా మెంబరుకూడా పోయింది.

సురభి వైద్యశాల

సూళూరు పేట.

మాది కాళహస్తిలో కొన్ని తరములుగా జమీందారుల ఆశ్రయమున పేరు ప్రఖ్యాతుల సంపాదించిన సాంప్రదాయ వైద్యము.

క్షయవ్యాధులను మావైద్యమునకు పెట్టినది పేరు.

"కెంపుల" లేహ్యము మాయింట తప్ప మరెచ్చటను లేదు.

మేముచేయు వరంగాది లేహ్యము పట్టె రు. 400 లగును.

ఈ ప్రకరణము మరెచ్చటను కానరాదు.

ఎట్టి కఠిన, దీర్ఘ, కర్మ వ్యాధుల నైనను భగవంతుని దయ గల్గిన కుదర్చగలము. మేము పోస్టుద్వారా వైద్యము చేయము.

మావద్దకు వచ్చిన వారికే మాత్రమే మావైద్యము లభింపగలదు.

సురభి కృష్ణయ్య,
ఆయుర్వేద వైద్యుడు,
సూళూరుపేట, నెల్లూరు జిల్లా.

అద్భుత జోస్యము.

(శంకరం.)

మా॥శెట్టి:—అయ్యా జోస్యులవారూ నాలాలకం చూచి నాభావి భాగ్యోదయాన్ని లిఖించండి.

జ్యో:—ఏమండి శెట్టిగారూ! మాది ఒట్రే జోస్యలిపం చేయిబాలు జాతకమవాకళ్యం.

శెట్టి:—(చెయిచూపుడురు)

జ్యో:—మీకేకాదు మీపార్టీకే మంచి రోజులు గతించినవి. ఇకముందు ఒకొక్కక్కరే తెర మీదనుండి జారుకుంటారు. రిజర్వు బ్యాంకు గవర్నరు సిప్పు గంతు గొడుతుంది. ఎలక్షన్లలో పూర్తి లేదాతో సామి కొట్టేస్తారు.

శెట్టి:—అయితే నాకు చాలుగాని మా మొదలారిగారి చెయిచూడండి.

రామస్వామి మొదలారి:—(చెయిచూపును)

జ్యో:—వీరు బహు ప్రతిభాశాలి, విద్యాధికృతల్లో లోటులేదు. వీరెక్కిన పడవ మంచిది కాదు. అందుకనే సత్యమూర్తి ఢంకా మీద దెబ్బేసి గెలుస్తారు.

రామ-మొద:—నా కేలిక మొంగివిందిగాని మా సాహెబ్ గారి చెయిచూడంటి మరి.

సాహె:—క్యాభాయి నాకీ చూస్తావ్.

జ్యో:—ఆహా! నేనేగారు నాకంటె ముందు శనే చూస్తున్నాడు. మీరాసించిన గొప్పపదవి, గ్రహచారం తన్నుకపోయింది. ఇప్పుడు చేతులో ఉండేదాన్ని నవంబరు 1 తేది ఉదయం 11-60 గం॥కు ధనవంతుడు తొలగిస్తాడు. ఇదికొకటున్నది. దాన్ని స్నేహితుడు సెంట్రల్ మెంబరు బహుశా 1936 లో లప్టా యిస్తాడు. ఆవల కావలసినంత విశ్రాంతిగా నిద్రపోవచ్చు. అనవసర శ్రమంతా తొలగిపోతుంది. తర్వాతనైనా ప్రజాశయాలకు అడ్డు రాకుండా ఉంటె "అల్లా" కనికరిస్తాడు.

జమీం:—అయ్యా జోస్యులుగారూ మాకొంచెము చూడండి.

జోస్యు:—మీపార్టీ నాయకుని చెయిచూపించాలి. మీయందరి కథా విధానము చెప్పావచ్చు.

నాయ:—(చెయిచూపును).

జ్యో:—ఇది నీయదృష్టంగాదయా నీదబ్బా నిన్ను ప్రతిభావంతుణ్ణి చేస్తున్నది. జస్టిసు పార్టీలో జమీందార్లు చేరకుంటే యీపార్టీ యింకొంతకాలం జీవించి యుండేది. పాపం!

నాయ:—పూర్తిగా చెప్పండిమరి.

జ్యో:—నేను చెప్పేదేమిటి 1936 సంవత్సరమే మీకు స్వస్తిచెపుతుంది. మీరు ప్రజలకు చేసిన ద్రోహం మిమ్మల పదమ్యాల చేస్తుంది. మీకు ఒక్కటే మాత్రం ఉన్నది. ఇంటనే మీరు మీఅనుచరుల మాటలు వినకుండా మీ క్రింది రైతుల వాంఛల సంపూర్ణంగా నెరవేర్చితే మీకు రాష్ట్రంలో నాయకత్వం పోయినా కొందరికెంలో పర్యార్త్వమైనా ఉంటుంది. అజాగ్రత పడితే అదిపోతుంది.

ఏలాగనండీ సారంలో బ్రతకటం పాపం. జస్టిసుపార్టీ ఎగిరినట్లే అయినా మన్నెఖాంగారికి దక్షిణాఫ్రికా ఏజంటు పదవుంది గా మీరంతా అభినందనాలు స్వీకరించండి. "జై గాంధీ మహాత్మునకు జై"

దేశంలో అనేక అసత్య ప్రచారాలు జరగటం వల్ల అసలు సంగతి ప్రజల కెరుకపడకుండాపోయే అవకాశం జరిగిన సంభాషణలు, విచారణలు పాఠాలన్నీ అందరికి అర్థం అయ్యేలాగున నిక్షిప్తంగా

... మాటలు.

బాబూ! ఈ ప్రపంచంలో నిజంగా న్యాయానికి తావులేదండీ! రంగనాయకులు గారంటే ఏవో విదేశాలకెళ్లి ఎంతో విజ్ఞానం సంపాదించి వచ్చినందున ఎంత క్లిష్టప్రశ్న వేసిన వాటికి చెప్ప వంటు ప్రశ్నలే గనుక స్వతంత్రవాదు ప్రకటించారు. రామయ్యగార్ని గురించి బాగా తెలిసినవారి విద్యార్థిశయాన్ని ఆమూలాగ్రంగా తెలుసుకొన్న "జమీన్‌రయితు" "సుబోధిని" పత్రికలు వారి కొన్ని ప్రశ్నల్ని ప్రకటించుట నిజంగ అన్యాయమే. ఏవో రెవాలి విశ్వ విద్యాలయం అనేదొకటుంటే అందులో పీయచదివింది రత్నహారం గదా. సంపాదించింది గ్రుడిపొందిక్యంగదా. భగ్నంజాలకి ఏవో తాలూకాబోర్డులో సంపాదించిన స్వార్థనిష్ఠాన శాస్త్రోన్నంతా ఉపయోగించి సమాధానాలు చెప్పితే, ఏబాకిస్టయిచేతో వ్రాయించుకోని వల్లించి చెప్పేరా అని అంటారు. నిండుసుండక్లేసో పీసమాధానం ఈయనంటే, తోణ ప్పుండా ఈయనతెలివితేటలు ఇంతేనా అంటారు. ఈఎన్నికలు కాదు కానీండి అభ్యర్థుల అందు కనుక్కుంటున్నారు ఓటర్లు. ముందుకుపోతే నయ్యి; కొంతకాల్లికే గొయ్యిగా ఉంది రామయ్య గార్కి. జమీన్‌రయితు, సుబోధిని లు శాస్త్ర కనికరించాలి. లేకుంటే ఇదంతా పొట్టేంగు బిలోకి వెట్టుకాదండీ.

పోనీ ఎక్కెటుబ్యాండు అక్షలమీదకాని, శ్వేత పత్రంమీదకాని, రజన్య బ్యాంకుల మీద కాని అభిప్రాయాలీవంటే, విషయం తేలింది వ్వటం కష్ట మేనుకోండి; రావుబహద్దూరు, రాజభక్తి సభలను గురించన్నా చెప్పకూడదా అంటే — జంం ఎంగిన వాళ్ళమ్మడికి బంధ్యం ఎందుకూ? లాకీచాక్షీలని సమర్థించారో, రాజభక్తి సభలు చేసారో, ఉదరసేవ చేసారో, అందరికి తెల్సిన విషయం. పత్రికల్లో పడింది కాకపోయినా రెండు కొమ్మల్ని సంపాదించారే అవి ఏలాంటివారికో స్తాయో అమాత్రం గ్రహించరేరు. అనవసరంగా ఎందు కలావార్ని కష్టపెట్టడం. కుప్పస్వామిగారి లా జిల్లాబోర్డు అధ్యక్షులొచ్చినా రాకున్నా అలావిగ్రహన్నన్నా తయారుచేద్దాం అని తంటాలు పడుతుంటే మాచి సహించరేరండీ? ఇదేనా ఈకాంగ్రెసువారి సత్యాగ్రహం. ఏవో విదేశాలకెళ్లి వదివొచ్చారంటారే రంగాగారు ఇతరమాత్రం అంతరార్థం గ్రహించ లేకపోయ్యారే. ఇదంతా ఒకచిన్న కపటనాటకమే గా. ఇప్పటికైనా రామయ్యగార్ని ఇక్కట్టుల పెట్టకండి. ఇంక ప్రశ్నలెయ్యకండి?

*   *   *

రామయ్యగార్ని గురించిరత్రాసాను. మారంగనాయకులుగార్ని గురించికూడ వ్రాయాలేదంటారేమో రయితులు పాటలు పలుగులు తీసుకుంటారు. రంగనాయకులుగార్కి కోపంవస్తుంది. వీరికి కోపంవచ్చిందాఅంటే ఎదుట నిలవలేము. గాండీ వాన్ని ధరించిన అర్జునుడిలో అన్నా పోరాడవచ్చుగాని వీరితో వివాదాలే చెయ్యలేరు. ఏవో వీర్ని గురించికూడా కాస్త చెప్పతా. అసలు రంగనాయకులుగార్ని గురించి చెప్పాలంటే నాకన్నా రామయ్యగారే సమర్థులు. ఆయనచెప్పితే నమ్మటంలేదంటే ప్రజలు, దానికెవరేం చేయగలరు. ఈయనగారుఇగ్లాండెళ్లొచ్చాడన్న మాటేగాని శుద్ధ పచారిసభారతీయుడే. త్రాగుడా ఎరుగరు. ద్యాన్సింగాఅంతకుమున్నే. లిక్లగోచెట్టి, చక్కని లాల్చీతొడిగి, అందమయిన పండిత శాల్వా ధరించిరే నిఖరంఅయిన హైందవుడల్లే ఉంటారు. వె నక నూల్లేమ్మ్యలేవాఅంటే కుర్రతనం. కాస్త పోకవిదగాలికుర్లటం సహజం. పాపం ఇప్పుడైనా ఎంతవయస్సండీ? మూడోసారి భారతశాసనసభకి నామినేషనికి సరిగ్గా ముప్పైనాలుగేండ్లు. పోయిగా విద్యావతియైన భార్య లభించిందే చాలు. రా, ఏదో వాల్గొండల రూపాయల ఉద్యోగం చేసుకుంటూ కులాసాగా మహాసభ టీచర్గుడ్డ 1935 మోడల్ ఫోర్డులో తిరగాల్సిన రోజులు గాదండి. పాపం భారతీదేవిగారి దురదృష్టం వల్ల గానీండి, మన అదృష్టంవల్ల గానీండి రామయ్యగార్కి తనిపట్టడంవల్ల గానీండి ఈదేశ సేవలో రంగాగారు భగవంతుడు తగిన పట్టుదలా మనోబలం ఇచ్చాడు. ఆరోగ్యం లేకున్నా పల్లెటూళ్ళు నల్లాగే తంటాలు పడుతున్నారు. కాని వీర్ని మాత్రే ఒకచిన్న సామెత జ్ఞాపకానికొస్తుందండీ. తృణం తీక్షణాలేదు; వీరికా దమ్మిడీ ఆదాలేదు. అయితేఏంకాని దేశం రయితులు బాగుపడలేదా అంటే; నిజమేమరి. ఇక నేను చెప్పేదేముందండీ.

"రంగాకే ఓటియ్యిమా దేశభంగాము లే భోకరామా"

(నాగేశ్వరరావు)

అసెంబ్లీ ఎన్నికలు.

నవంబరు 10 తేది

గుంటూరు, నెల్లూరు, రైతులకు విజ్ఞప్తి.

గోగినేని రంగనాయకులుగారికే

రైతు సోదరులారా!

మన రైతు సోదరులకు గలుగు అన్నివిధములైన నష్టకష్టముల గురించి కొంతేమంది అనుభవజ్ఞుల ప్రోత్సాహముచే కొన్ని సందర్భముల గూర్చి యిప్పుడున్నా ప్రస్తావించవలసిన తరుణమగుటచే ప్రస్తుతము రిసెటల్‌మెంటు, రైల్వే, పోస్టల్, యిన్‌కంటాక్సు, రిజిస్ట్రేషన్, స్టాంపు డ్యూటీ, మొదలగు యావదంశముల గురించి, ప్రతి రైతు సోదరులున్నూ శ్రద్ధవహించి పనిచేయవలసి యున్నది. ఇందును గురించి శాసనసభలు మొదలగు వానిలో చర్చించవలసి యున్నది. పైసందర్భముల గురించి పనిచేయుటకు అనుభవజ్ఞులును, తెలివి, పట్టుదల కలిగి మన రైతు సోదరులను గురించి పనిచేయతగిన వ్యక్తి కావలెను. మనకు తెలిసినవారలలో ప్రస్తుతం గోగినేని రంగనాయకులు గారొకరుగాయున్నారు.

గనుక మన రైతు సోదరులందరు శ్రద్ధవహించి ఏకీభావముతో రాబోవు అసెంబ్లీకి ప్రజల తరపున నెల్లూరు, గుంటూరు మండలములకుగాను, సదరు రంగనాయకులుగారిని పంపిన యెడల అందరికి అన్నివిధముల చాలా లాభకరము, సౌకర్యముగా నుండునని నమ్ముచున్నాము. శ్రీరంగనాయకులుగారి వ్యక్తి, సామర్థ్యముల గురించి ప్రతివారికి తెలిసియుండుటను బట్టి తిరిగి ముచ్చటించుట అవసరముండదని తలచి వ్రాయపూనుకొనలేదు. తరుణము వచ్చినపుడు మనమందరము ఉపేక్షవహించక రైతులమగు మనము భరించలేని పన్నులు మొదలగు వానిని గురించి తగ్గించుకొని సౌఖ్యపడు విషయములో సదా శ్రద్ధవహించి పనిచేయువారికిగా పంపుటలో ఐక్యభావముతోను పట్టుదలతోను ఇతరులకుమన జిల్లాల రైతులు మార్గదర్శకులై పనిచేయవలసినదిగా అనుగ్రహింపుడని దైవముకు ప్రార్థించుచున్నాము.

తమ విధేయులు,

బెజవాడ గోపాలరెడ్డి	మేనకూరు బలరామిరెడ్డి
తిక్కవరపు రామిరెడ్డి	లేబూరు సుబ్బరామిరెడ్డి
అడపాల సుబ్బారెడ్డి	రేబాల సుందరరామిరెడ్డి
రామిరెడ్డి చెంచురామిరెడ్డి	దామవరపు రంగారెడ్డి
నెల్లూరు పట్టాభిరామిరెడ్డి	మోపూరు ముద్దు కృష్ణారెడ్డి
వేమారెడ్డి సుందరరామిరెడ్డి	నాగారెడ్డి రామిరెడ్డి
ఇసనాక రామసుబ్బారెడ్డి	ఒంగోలు తిరుమలకొండారెడ్డి
పొణకా పట్టాభిరామిరెడ్డి	అత్తిపల్లి సుబ్బరామిరెడ్డి
పెళ్లకూరు వెంకురెడ్డి	ముప్పాళ్లి సుబ్బారెడ్డి
మేరా రామారాఘవరెడ్డి	కాకుటూరు సుందరరామిరెడ్డి
కారు సుబ్బరామిరెడ్డి	పెమ్మసానిగిరి యప్పనాయుడు
కొమ్మి లక్ష్మయ్యచౌదరి	మక్కెన దుర్గా కృష్ణప్రసాదనాయుడు
చతుర్వేదుల రామచంద్రయ్య	చేవూరు చిన పిచ్చిరెడ్డి

దేశీయ పరిశ్రమలను ప్రోత్సహింపుడు!

స్వదేశీ సరకులనేగొని హిందూదేశ

ఆర్థికదుస్థితిని బాపుడు!!

ప్రతితాలూకాలో కమీషన్ మీద సబుయేజంట్లు కావలయును.

గద్వాల్, కేరళ, మార్గో మొదలగు పరిమళమగు సబ్బులు
బెంగాలు, పౌనలూరు కాగితములు, స్వదేశి
నిప్పుపెట్టెలు, సిగరెట్లు, గొడుగులు
తదితర ఫాన్సీ సామానులు
మిగుల సరసమైన ధరలకు
విక్రయించబడును.

ది నేషనల్ బిజినెస్ కార్పొరేషన్,

ఏజంట్సు అండ్ హోల్‌సేల్ డీలర్సు,
పెద్దబజారు, నెల్లూరు.

సనాతన ఆయుర్వేద ఫార్మసి, నాయుడుపేట.

(1) గనేరియా మిక్చర్:—5 దినములలో గ్యారంటీగా కుదుర్చును. వెల. 1—0—0

(2) జ్వర కేసరి:—అన్నివిధములైన జ్వరములను నమ్మకముగా పోగొట్టును ,, 0—12—6

(3) గృహసంజీవిని:—హైపూతకు, జానికి పుమ్మకొనుటకు పనికి వచ్చును. అనేకవ్యాధుల నివారించును. ,, 0—10—0

(4) నైట్ పిల్స్:—సుఖవిరోచనకారి. మలబంధమును పోగొట్టును. ,, 0—2—6

(5) గోరోచన మాత్రలు:—బిడ్డలకువచ్చు అన్నిజబ్బులకు వాడదగిన సంజీవిని ప్యాకెటు 1 ,, 0—2—6

పోస్టేజి ప్రత్యేకము:— వాడవలసిన విధానము, మందుతో పంపుదుము.
ఏజంట్లు కావలెను. కమీషన్ యివ్వబడును.

ఆర్. ముద్దుకృష్ణయ్య, ఆయుర్వేద డాక్టరు,
నాయుడుపేట, నెల్లూరుజిల్లా.

ఎస్టేటు ల్యాండు సవరణ చట్టము

జమీందారీ చెరువుల మరమ్మతులు

(కొన్నిలకంటి అప్పారావుగారు.)

1

1934 వ సంవత్సరపు 8 వ నెంబరు ఆక్టువలన ప్రస్తుత ఎస్టేట్లు ల్యాండు ఆక్టు స్వరూపము మారినదనియే చెప్పవచ్చును. ఈవ్యాసమున చెరువుల మరమ్మతునకు సంబంధించిన 8 వ అధ్యాయము నందలి విషయములు చర్చింప దలచితిని. చెరువుల మరమ్మతునుగురించి పూర్వపు ఆక్టునందుఁగూడఁ గొన్ని సెక్షనులు కలవు. అవి నిరుపయోగమైన వనుటకు సందియములేదు. వానిద్వారా ఏచర్య యు జరుగనందువలననే నూతన ఆక్టు నందు క్రొత్త సెక్షనులు చేర్చవలసి వచ్చి నది. చెరువు మరమ్మతుకు సంబంధించి నట్టియు ఆయకట్టకు సంబంధించినట్టియు సెక్షనులన్నియు 8 వ అధ్యాయమున కలవు. ఆంగ్లభాషయందుండు ఒక్కొక్క సెక్షన్ సబ్ సెక్షను నందలి విషయములు వరుసగా వివరింతుమేని చదువువారికి విసుగు జనించునను నభిప్రాయమున అట్లుచేయుటమాని ఈవిషయమును గూర్చిన విషయ సంగ్రహమును, సాధక బాధకములును మాత్రము వివరింపఁ బూనితిని.

(ఎ) జమీందారీ గ్రామమునందలి చెరువులు 1. మేజర్ చెరువులనియు, 2. మైనరు చెరువులనియు రెండువిధములుగా విభజింపఁ బడినవి. 200 యకరములకుఁ గ్రా అంతకుమించని ఆయకట్టుకలిగి మాగాణికి సేద్యస్థిచేయు చెరువులును, రైల్వేలైనుకు సమీపమున నుండుట మొదలగు కారణములచే ముఖ్యములైన వని కలెక్టరుకు తోచినట్టి చెరువులును అవి రెండువందల ఎకరములకు మించకుండినను మేజర్ చెరువులని పిలువఁబడును.

మేజర్ చెరువు కానట్టి ప్రతిచెరువును మైనరు చెరువని పిలువఁబడును. అనఁగా 200 యకరములకు తక్కువ ఆయకట్టు మాగాణికి సేద్యస్థిచేయు ప్రతిచెరువు మైనరు చెరువని పిలువఁబడును.

జిల్లాకలెక్టరు ఒకచెరువును మేజరు చెరువులని జిల్లా గెజటులో ప్రకటింప వచ్చును.

(బి) మేజర్ చెరువుల మరమ్మతుకు సం[illegible]జలు జిల్లా కలెక్టరుకును మైనర్ చెరువుల అర్జీలు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకును పెట్టుకొనవలెను.

(సి) మేజరు చెరువులకు సంబంధించిన అర్జీలకు రు 200 లకు మించనట్టియు మైనరు చెరువులకు సంబంధించిన అర్జీలకు రు 100 లకు మించనట్టియు మొత్తములు డిపాజిట్టుగా కట్టవలెను. ఈ డిపాజిట్టు మొత్తముల వినియోగమును గూర్చి రెండవ వ్యాసమున చూడనగును. ఎంత డిపాజిట్టు మొత్తము కట్టవలసి నది యు అధికారులచే నిర్ణయింపఁబడును.

(డి) ఆయకట్టు మాగాణిలో నాలుగోవంతు భూమికి ఖామందులుకాని ఆయకట్టు మాగాణికి చెల్లింపఁబడు శిస్తులో నాలుగోవంతు సిస్తు చెల్లించువారుకానీ మైన చెప్పబడిన విధమున ధరఖాస్తులు పెట్టుకొనవచ్చును.

ఆయకట్టునుగూర్చి ప్రత్యేకముగ వ్రాయుట అవసరము. అందువలన ప్రస్తావన విషయములనుగూర్చి మాత్రమే ఇచ్చట వివరించుచున్నాము. డిపాజిట్టును గూర్చిన సెక్షనునందు పూచీగా కోరఁబడు మొత్తము కట్టవలసి యుండునని చెప్ప బడియున్నది. దీనినిబట్టి డిపాజిట్టు లేకయే అర్జీ దాఖల్ చేయవచ్చుననియు, అర్జీని చదివిన తరువాత అధికారికి తోచిన విధమున ఇంత మొత్తము కట్టవలసి యుండునని ఉత్తరువు చేయవచ్చుననియు, ఆమొత్తము కట్టఁబడిన మీఁద అధికారి విచారణకు ఉత్తరువు చేయవచ్చునని స్ఫురించుచున్నది. డిపాజిట్టు విషయము ఇంతకన్నను స్పష్టముగానుండునేని రైతులకు సుఖముగ నుండుననుటకు సందియములేదు. నాలుగోవంతు రైతులుకాని నాలుగోవంతు శిస్తు చెల్లించు రైతులుకాని దరఖాస్తు చేయవచ్చునని ఆక్టునందుకలదు. పార్టీలుండు నీడినములలో ఏగ్రామమునందును రైతులందరు ఏకీభవించి డిపాజిట్టు మొత్తము వసూలుచేసి కట్టుట దుర్లభము. అందువలన డిపాజిట్టుమొత్తముముందుగాచెల్లించవలెననుటకన్న మరియొక విధానము సూచింపఁబడి యుండునేని యుక్తముగనుండెడిది. అర్జీ 1-కి రు 10 ల స్టాంపు ఫీజు విధించి, అర్జీ న్యాయమైనదని ఏర్పడునేని దానికగు కర్చు ప్రొపైటరు వలనను, అర్జీ అక్రమమైనదని ఏర్పడునేని దానివలన కలుగు నష్టపు మొత్తమును ఏర్పరచి, ఆమొత్తము ఆయకట్టు పన్ను ద్రవ్యముమీఁద పంచి, గవర్నమెంటు గ్రామ ముసబులద్వారా వసూలుచేయునట్లు చట్టము నిర్మింపఁబడునేని అది యుక్తముగానుండెడిది. పదిరూపాయలు వ్యయముచేయువారు జవాబుదారీ రైతులేవ యుందురు. పూర్వపు నిరుపయోగమైన విధానమును మార్చి పైన వివరించిన విధానమునైనను ఏర్పరచినందుకు శ్రీ క్యాంబెల్ గారికి జమీందారీ రైతులందరు వందనములు అర్పించుచున్నారు. దారి చూపింపఁబడినందున, ఇచ్చట చూపింపఁబడిన పద్ధతి మీఁదనో, లేక మఱేయొక పద్ధతి మీఁదనో ఆక్టు సవరణ చేయబడుటకు జమీందారీ రైతులు ఆందోళన చేయవలసియున్నారు.

136 ఎ (1) లో ఆయకట్టుయొక్క నిర్వచనము ఈవిధముగనున్నది. చెరువు క్రింద సాగుచేసి కొనఁబడుటకు హక్కుగలిగియుండు భూములన్నియు ఆ చెరువు క్రింది ఆయకట్టు అని చెప్పబడును." ఆయకట్టునుగూర్చి మరియొక వ్యాసమునఁ జర్చింపఁబడునని ముందు వాగ్దానియుంటిని దీనినిగూర్చి ఏర్పడియుండు సెక్షనుల లోని భాష సందిగ్ధముగ నున్నదనియే చెప్పవలసియున్నది.

మేజరు చెరువులెవ్వియో మైనరు చెరువు లెవ్వియో విధిగా నిర్ణయించఁబడుటకు ఆక్టునందు ఎవ్వరికిని అధికారమీయఁబడియుండలేదు. ఏచెరువుక్రిందైనను 200 యకరములకు తగ్గిన విస్తీర్ణము కలిగియున్నను, అట్టి చెరువును కొన్ని కారణములచే మేజరు చెరువుగా నిర్ణయించుటకును, అప్రకారము జిల్లా గెజట్‌లో ప్రకటించుటకును కలెక్టరుకు అధికారముకలదు.ఇచ్చట "మె" అనుశబ్దము ప్రయోగింపఁబడియున్నది."మె"శబ్దము ప్రయోగింపఁబడుచోట్ల "చేయవచ్చును" అనునర్థము స్ఫురించును. అందువలన మేజర్ మైనర్ అను శబ్దములు ఎచ్చట ఉపయోగింపఁబడియున్నవో విచారింతము. 136 (సి) సెక్షనులో ఈ అధ్యాయము క్రింది పిటిషనులలో మేజరు వర్క్‌లకు సంబంధించినవి జిల్లా కలెక్టరు వల్లను, మైనరు వర్క్‌లకు సంబంధించినవి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు వల్లను విచారింపఁబడునని చెప్పఁబడియున్నవి. ఈ అధ్యాయమున్క్రింద విచారింపఁబడు పిటిషనులు (1) చెరువుల మరమ్మతుకు సంబంధించినవియు (138 ఎ. బి. సి, సెక్షను చూడుము) (2) ఆయకట్టు నిర్ధారణ చేయుటకు (ప్ర[illegible] రైతులుకాని పెట్టుకొనుపిటిషనులు సెక్షను 110) నై యున్నవి. ఆయకట్టు నిర్ధారణ విషయమునఁ జేయబడు విచారణకు డిపాజిట్టు మొత్తము కట్టవలసిన అవసరము కన్పించదు. దీని విషయమున పిటిషన్ సాధారణ స్టాంపులతోడనే గవర్నమెంటువారు తృప్తిఁజెందుదురు. కాని ఈ ద్వివిధములైన పిటిషనులకును విచారణ ఒకేవిధముగ జరుగునట్లు 136 వ సెక్షను విధించుచున్నది. కనుక మరు వ్యాసమున వివరింపఁబడు విచారణ విధానము ఆయకట్టు నిర్ణయ విచారణకుఁ గూడ వర్తించునని ఆమో సందర్భములందు గ్రహింపదగును. కనుక చెరువుల మరమ్మతు సందర్భమున మేజర్ చెరువుల విచారణ కలక్టరు చేయునట్లే, ఆయకట్టు నిర్ధారణ విషయమునను, మేజరు చెరువుల విచారణ కలెక్టరు నందును, మైనరు చెరువుల ఆయకట్టు విచారణాధికారణము రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు నందును ఉంచఁబడియున్నది. దీనివలన పైద్వివిధములైన విచారణలు జరుగునపుడు విచారణయందే యేచెరువు మేజరు చెరువైనదియు, ఏచెరువు మైనరు చెరువైనదియు, రుజువు పరచుకొనుట అవసరమగుచున్నది. ఈ విచారణ గొడవ దుర్భరముగ దోచుచున్నను, ఇది గ్రుడ్డికంటికంటె మెల్లకన్ను మేలనునట్లున్నది. ఇంతటి వ్యయ ప్రయాసలకు లోనగు పద్ధతి బీద రైతులకు అవలంబనీయము కాదేమో యని తోచెడిని.

విశ్వనాథ వైద్యశాల

ట్రంకురోడ్డు, నెల్లూరు.

మాపద్ద నిర్దుష్టముగా అనేకవిధములైన ఔషధములు అప్పటికప్పుడే తయారుచేయబడినవి దొరకును. మా విక్రయశాలలో అనుభవజ్ఞుడగువైద్యుడు ఉచితసలహానిచ్చుటకు సిద్ధముగ నుండును.

విశ్వనాథ సుబ్బరామవైద్య,
ఆయుర్వేద డాక్టరు,
(ప్రొప్రయిటరు.)

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకటాద్రిమాచాయుడు. జమీ రైతు ముద్రణాలయం, గాంధిబొమ్మ, నెల్లూరు.